## రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను
# కఠినంగా శిక్షిస్తాం



**అమరావతి:** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలు, డ్యూటీలో ఉన్న పోలీసులపై వైసీపీ సైకోలు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. జగన్ మోహన్ రెడ్డి మొన్న తెనాలి గంజాయి బ్యాచ్ రౌడీషీటర్లకు ఓదార్పు యాత్ర చేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.ఇప్పుడేమో తల్లిలా గౌరవించాల్సిన మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారికి మద్దతుగా నిలుస్తున్నారంటూ మంత్రి లోకేష్ దుయ్యబట్టారు. జగన్ తన తల్లిని, చెల్లిని మెడపట్టి బయటకు గెంటేశారని, అలాగే వారిని కోర్టుకు ఈడ్చారని ఫైర్ అయ్యారు. సొంత చెల్లి పుట్టుకపై దుష్ప్రచారం చేయించిన మీరు

...మిగతా 2లో

## అరెస్ట్‌కు రంగం సిద్ధం.. పరారీలో పేర్ని నాని, కిట్టు..!

**మచిలీపట్నం:** నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో కీలక సూత్రధారి, మాజీ మంత్రి పేర్ని నానితోపాటు ఆయన కుమారుడు పేర్ని కిట్టు అరెస్ట్‌కు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వారిద్దరు పరారీలో ఉన్నట్లు సమాచారం. ఎన్నికల ముందు ఓట్లు కోసం మచిలీపట్నంలో నకిలీ పట్టాలను పేర్ని నానితోపాటు పేర్ని కిట్టు పంపిణి చేసినట్లు విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై ప్రభుత్వాధికారులు విచారణ జరిపారు. దీనిలో వీరి ప్రమేయం ఉందని వారు నిర్ధారించారు.త్వరలో వీరిద్దరిపై

...మిగతా 2లో



## సూపర్ సిక్స్‌లో మరో హామీకి
# చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

**అమరావతి:** సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీని అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వానికి ఏడాదైన సందర్భంగా గురువారం తల్లికి వందనం పథకం నిధులు విడుదల చేయాలని నిర్ణయించారు. 67.27 లక్షల మంది తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.8,745 కోట్లు జమ చేయనుంది. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లి వందనం ఇస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది ఒకటో తరగతి, ఇంటర్‌లో చేరిన వారికీ తల్లికి వందనం అమలు చేయనున్నారు. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే నిధులు జమ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈమేరకు విధి విధానాలు ఖరారు చేస్తూ ఇవాళ జీవో విడుదల చేయనుంది. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది.

**తల్లులకు అభినందనలు.. విద్యార్థులకు శుభాకాంక్షలు: మంత్రి లోకేశ్**

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా తల్లికి వందనం అమలుకు శ్రీకారం చుట్టామని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ సందర్భంగా తల్లులకు అభినందనలు.. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బడికి వెళ్లే పిల్లలందరికీ తల్లికి వందనం అందుతుందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, దీపం-2 అమలు చేశామని పేర్కొన్నారు.

### మాట నిలబెట్టుకున్న సర్కార్

తల్లులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తల్లికి వందనం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు తల్లులకు కానుకగా తల్లికి వందనం నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. నేడు తల్లికి వందనం నిధులు విడుదల కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం కింద వారివారి ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేయనుంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం

...మిగతా 2లో



## ఎన్డీఏ ప్రభుత్వంలో రైతులకు అధిక ప్రాధాన్యం

**అనకాపల్లి:** అన్నదాతలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. రైతే దేశానికి వెన్నుముక అని ఉద్ఘాటించారు. రైతు సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం ఎంతగానో కషిచేస్తోందని పేర్కొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఎస్ రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో ఏరువాక కార్యక్రమంలో

...మిగతా 2లో

## గత ప్రభుత్వం హంద్రీనీవా ప్రాజెక్టుకు రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు
### మంత్రి నిమ్మల రామానాయుడు

**కల్లూరు:** కర్నూలు జిల్లాలో 2,294 పనుల కోసం రూ.2,014 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా కల్లూరు మండలం తడకనపల్లెలో సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. గోరకల్లు

...మిగతా 2లో



## పొదిలిలో జగన్‌కు వ్యతిరేకంగా మహిళల నిరసన..
# వైకాపా కార్యకర్తల రాళ్లదాడి

**పొదిలి:** ప్రకాశం జిల్లా పొదిలిలో మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కొంతమంది మహిళలతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వైకాపా కార్యకర్తలను చెదరగొట్టారు.

పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించేందుకు జగన్ వస్తుండటంతో రథం రోడ్డులోని పీఎస్ఆర్ కాలనీ సమీపంలో నల్లబెలూన్లు, ప్లకార్డులతో మహిళలు ఆందోళన చేపట్టారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్‌లో, వైకాపా నేతలు చేసిన అసభ్య వ్యాఖ్యలను జగన్ ఖండించకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణ చెప్పాకే



ఆయన పొదిలిలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. 'షేమ్..షేమ్ జగన్', 'భారతిరెడ్డి మౌనం వీడాలి' తదితర నినాదాలు చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లదాడి చేశారు.





## యోగాంధ్రలో ఎన్టీఆర్ జిల్లా మరో రికార్డ్: ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ:** యోగాంధ్రలో ఎన్టీఆర్ జిల్లా మరో రికార్డ్ సష్టించిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఉద్ఘాటించారు. బరమ్ పార్క్‌లోని బోట్లలో యోగా ద్వారా ప్రపంచ రికార్డ్ సష్టిస్తున్నామని చెప్పారు. గతంలో డ్రోన్ల ద్వారా ఇదే స్థలంలో ప్రపంచ రికార్డ్ సాధించామని గుర్తుచేశారు. బోట్లు, ఫంట్ల మీద వెయ్యి మందికి పైగా యోగాలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు ఎంపీ కేశినేని శివనాథ్.

మన దేశంలో పుట్టిన యోగాకు మళ్లీ పూర్వ వైభవం వస్తుందని కేశినేని శివనాథ్ అన్నారు. ఇవాళ(బుధవారం) యోగాంధ్రలో భాగంగా బరమ్ పార్కులోని కష్ణానది నడిబొడ్డున పడవులపై యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమాన్నిఎంపీ కేశినేని శివనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి

...మిగతా 2లో

**ఇన్ కెమెరా విచారణ..**

# 50 నిమిషాలు.. 18 ప్రశ్నలు

**కాళేశ్వరం కమిషన్ ప్రశ్నలకు సావధానంగా సమాధానం చెప్పిన కేసీఆర్**

**లక్ష కోట్ల ప్రాజెక్టులో నాణ్యత, డిజైన్లపై ప్రధానంగా ప్రశ్నలు సంధించిన జస్టిస్ ఘోష్**

**భారీగా తరలొచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు.. మోహరించిన పోలీసులు**



హైదరాబాద్, మనం ప్రతినిధిః తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. బుధవారంనాడు హరీశ్ రావుతో పాటు పార్టీ సీనియర్ నేతలతో కలిసి కేసీఆర్ బీఆర్కే భవన్‌కు చేరుకున్నారు. స్వల్ప అనారోగ్యాన్ని కారణంగా చూపుతూ ఇన్ కెమెరా విచారణను కేసీఆర్ ఎంచుకున్నారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో

...మిగతా 2లో

### దైవ సాక్షిగా వాస్తవాలు చెప్తానని ప్రమాణం..

కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ కేసీఆర్ ను 50 నిమిషాల పాటు విచారించారు. కమిషన్ అడిగిన ప్రతి ప్రశ్నకు ఆధారాలతో సహా నివేదిక సమర్పించారు కేసీఆర్. దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన పీసీ ఘోష్ మొత్తం 18 ప్రశ్నలను అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలను కేంద్రీకరించింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో

...మిగతా 2లో

## మనుషులా? మృగాలా?

### మహిళలను సంకర జాతి అంటారా?: మంత్రి సంధ్యారాణి



**అమరావతి, విజయనగరం:** 'మహిళలను సంకర జాతి అంటారా? ఇంత నీచులా? మనుషులా? మగాలా..! సజ్జల కు సమాజంలో తిరిగే హక్కులేదు' అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మండిపడ్డారు. మంగళవారం ప్రకటన విడుదల చేశారు. 'చేయకూడని తప్పులు చేస్తున్నారు. కాలగర్భంలో

...మిగతా 2లో


రానున్న ఐదు రోజులు

**భారీ వర్షాలు**

ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

2


## ఫ్రాన్స్‌లో 15 ఏండ్ల లోపు పిల్లలకు
# సోషల్ మీడియా నిషేధం!




**ప్యారిస్, జూన్ 11:** పిల్లల్లో సోషల్ మీడియా ప్రభావాన్ని తగ్గించేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. 15 ఏండ్ల లోపు పిల్లలు సామాజిక మాధ్యమాలను వినియోగించకుండా కట్టడి చేయడంపై నిర్ణయం తీసుకోనున్నట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ వెల్లడించారు. యూరోపియన్ యూనియన్ ఈ తరహా చర్యలు తీసుకోకపోతే రాబోయే కొద్ది నెలల్లో తామే పిల్లలకు సోషల్ మీడియా యాక్సెస్ కు పరిమితం చేసేలా చర్యలు చేపడతామన్నారు. తూర్పు ఫ్రాన్స్ లోని నోజెంట్లోని ఓ పాఠశాలలో 14 ఏళ్ల విద్యార్థి తన బ్యాగ్ చెక్ చేస్తున్న సిబ్బందిని

...మిగతా 2లో

## అరుదైన ఖనిజాల ఎగుమతికి
# అంగీకరించిన చైనా



**ఒప్పందం కుదిరిందన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

**జిన్‌పింగ్ ఆమోదం తెలపడమే తరువాయి అని కూడా వ్యాఖ్య**

**వాషింగ్టన్, జూన్ 11:** ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంలో భాగంగా అరుదైన ఖనిజాలను అమెరికాకు ఎగుమతి చేసేందుకు చైనా అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. తాము కూడా చైనా విద్యార్థులకు వీసాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఓ పోస్ట్ పెట్టారు.'చైనాతో మా డీల్ పూర్తయ్యింది. ఫుల్ మాగ్నెట్స్, అవసరమైన ఇతర అరుదైన ఖనిజాల ఎగుమతికి చైనా అంగీకరించింది. అమెరికా కాలేజీలు, యూనివర్సిటీల్లో చైనా విద్యార్థులు చదువుకొనేందుకు

...మిగతా 2లో

## ట్రంప్‌ను లేపేస్తం

### ఆయన మంత్రులను, శ్వేతసౌధం సిబ్బందిని కూడా హతమారుస్తమంటూ అల్‌ఖైదా ప్రకటన

### ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేసిన ఆ ఉగ్ర సంస్థ అరేబియన్ పెనిన్సులా యూనిట్

**వాషింగ్టన్, జూన్ 11:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహా ఆయన కార్యవర్గంలోని కీలక మంత్రులను, శ్వేతసౌధం సిబ్బందిని హతమారుస్తామంటూ ఉగ్రవాద సంస్థ అల్ ఖైదా అరేబియన్ పెనిన్సులా విభాగం సంచలన ప్రకటన చేసింది. ఇటీవల ఈమేరకు

...మిగతా 2లో

# కష్ణా నదిలో పడవలపై యోగాసనాలు వేసిన యువత

**విజయవాడ:** యోగాంధ్ర కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు చేసేందుకు ఎన్టీఆర్ జిల్లా అధికారులు నిరంతరం కషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే అన్నీ ప్రముఖమైన ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లోనూ నిపుణులతో యోగాసనాలు వేస్తూ, వాటి ప్రాముఖ్యతను చాటి చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ విజయవాడలో బెరం పార్కు వద్ద కష్ణా నదిలో పడవలపై పలువురు యువత యోగాసనాలు వేసి ప్రపంచ రికార్డును నెలకొల్పారు.

# గత ప్రభుత్వం హంద్రీనీవా ప్రాజెక్టుకు రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా అభివద్ధికి కీలక పరిశ్రమలు తీసుకొచ్చామన్నారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్టు పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని దుయ్యబట్టారు. 'పోలవరం-బనకచర్ల' పూర్తయితే రాయలసీమ పచ్చగా మారుతుందన్నారు. దీన్ని ఓర్వలేక వైకాపా మొసలి కన్నీరు పెడుతోందని విమర్శించారు.

''ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చి, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత చంద్రబాబుదే. వారి ఆరోగ్య భద్రత కోసం దీపం పథకం తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే పెంచిన పింఛన్ అందించాం. వెయ్యి రూపాయలు పింఛన్ పెంచడానికి జగన్‌కు ఐదేళ్లు పట్టింది'' అని నిమ్మల రామానాయుడు అన్నారు.

# యోగాంధ్రలో ఎన్టీఆర్ జిల్లా మరో రికార్డ్: ఎంపీ కేశినేని శివనాథ్

(మొదటి పేజీ తరువాయి)

ముఖేష్ కుమార్ మీనా, కలెక్టర్ లక్ష్మీ శా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా డే సందర్భంగా ఏపీలో నిర్వహించే కార్యక్రమంలో రెండు కోట్ల మంది పాల్గొంటారని కేశినేని శివనాథ్ వెల్లడించారు. విశాఖపట్నంలో ఒకేసారి ఐదు లక్షల మందితో యోగా చేయడం ద్వారా మరో రికార్డ్‌కి సిద్ధం అవుతున్నామని అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు యోగాకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. జీవితంలో యోగా భాగమైతే... ఎల్లప్పుడూ ఆరోగ్యం మీ వెంటే ఉంటుందని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈరోజు ఒక రికార్డ్ సష్టించడం ఆనందంగా ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# ఫ్రాన్స్‌లో 15 ఏండ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం!




(మొదటి పేజీ తరువాయి)

కత్తితో పొడిచి చంపిన ఘటన తీవ్ర కలకలం రేపిన నేపథ్యంలో మెక్రాన్ ఈ ప్రకటన చేశారు. ఒక టీవీ ఇంటర్వ్యూలో మెక్రాన్ మాట్లాడుతూ.. యువతలో హింసాత్మక సంస్కృతి పెరుగుతోందని, డిజిటల్ వేదికల్లో పర్యవేక్షణ లేకుండా పిల్లలకు యాక్సెస్ ఉండటం వల్లే ఈ తరహా ధోరణి పెరుగుతోందన్నారు. చిన్నారులు, టీనేజర్లపై సామాజిక మాధ్యమాల ప్రభావం గురించి పలు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మెక్రాన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఒకవేళ ఫ్రాన్స్ ఈ నిషేధాన్ని అమలు చేస్తే ప్రపంచంలో ఈ తరహాలో కఠిన చర్యలు చేపట్టిన రెండో దేశంగా నిలవనుంది. గతేడాది ఆస్ట్రేలియా తమ దేశంలో 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగంపై నిషేధం విధించిన విషయం పాఠకులకు విదితమే.

# అరుదైన ఖనిజాల ఎగుమతికి అంగీకరించిన చైనా

(మొదటి పేజీ తరువాయి)

మేమూ అంగీకరించాం' అని ట్రంప్ వెల్లడించారు. ఈ డీల్ పై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆమోద ముద్ర వేయాల్సి ఉందని తెలిపారు. అమెరికాతో వాణిజ్యానికి చైనాకు ద్వారాలు తెరిచేందుకు జిన్ పింగ్, తాను కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇరు దేశాల మధ్య టారిఫ్ వార్ నేపథ్యంలో చైనా అరుదైన ఖనిజాల ఎగుమతిని నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఆటోమోటివ్, డిఫెన్స్ రంగాలకు ఇవి కీలకం. ట్రంప్ మొదలు పెట్టిన వాణిజ్య యుద్ధానికి ప్రతి స్పందనగా ఈ ఎగుమతులను చైనా నిలిపివేయడంతో ఇరు దేశాల మధ్య బంధం మరింత క్షీణించింది. ఈ క్రమంలోనే కాస్త వెనక్కి తగ్గిన ఇరు దేశాలు.. గత రెండు రోజులు లండన్ వేదికగా వాణిజ్య చర్చలు జరుపుతున్నాయి. ఇందులో భాగంగా ట్రంప్ నుంచి ఈ ప్రకటన వెలువడడం గమనార్హం.

# ట్రంప్‌ను లేపేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఆ సంస్థ నాయకుడు సాద్బిన్ అతేఫ్ అల్-అవ్లాకీ దాదాపు 30 నిమిషాల నిడివితో ఓ వీడియో విడుదల చేశాడు. అతడి తలపై అమెరికా 6 మిలియన్ డాలర్ల రివార్డును ఇప్పటికే ప్రకటించింది.

గాజాలో ఇజ్రాయెల్ చేపట్టిన యుద్ధానికి ప్రతీకారం తీర్చుకోవాలని సాద్ బిన్ అతేఫ్ అల్-అవ్లాకీ పిలుపునిచ్చాడు. అమెరికాలోని లక్ష్యాలపై దాడులు చేసేందుకు ఎలాంటి హద్దులు లేవని చెప్పాడు. ఈసందర్భంగా అధ్యక్షుడు ట్రంప్, వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్సె, టెక్ బిలియనీర్ ఎలాన్ మస్క్ సహా.. శ్వేతసౌధంతో సన్నిహిత సంబంధాలున్న ప్రతిఒక్క అధికారిని, నాయకుడిని, వారి కుటుంబాలను, బంధువులను లక్ష్యంగా చేసుకొంటామని అల్-అవ్లాకీ హెచ్చరించాడు. గాజాలో పాలస్తీనా వాసులకు వీరు ఎటువంటి ఆధారం మిగల్చలేదని.. అందుకే ఈ స్థాయిలో దాడులు చేస్తామని ఆయన చెప్పాడు. గతంలో అల్-అవ్లాకీ అమెరికాలో యూదులపై జరిగిన దాడులను పొగుడుతూ మాట్లాడాడు. వారికి ఎక్కడా సురక్షిత ప్రదేశమంటూ లేకుండా చేయాలన్నాడు. అల్ ఖైదా అరేబియన్ పెనిన్సులా సంస్థ యెమెన్ కేంద్రంగా పనిచేస్తోంది. అల్ ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్ మరణం తర్వాత అత్యంత ప్రమాదకర గ్రూపుగా ఈ అరేబియన్ పెనున్సులా అవతరించింది. సాద్ బిన్ అతేఫ్ అల్-అవ్లాకీ ఆ గ్రూపు నాయకుడు. అతడి తల పైనా రూ.50 కోట్ల రివార్డు ఉంది.

# మాట నిలబెట్టుకున్న సర్కార్

(మొదటి పేజీ తరువాయి)



ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది సర్కార్. తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ప్రభుత్వం చెల్లించనుంది. ఈ మేరకు 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించనుంది. తల్లికి వందనం పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను కూటమి ప్రభుత్వం జమ చేయనుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం నిధులు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు అర్ధరాత్రి నుంచే నిధులు విడుదలకానున్నాయి. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకూ తల్లికి వందనం పథకం అమలు కానుంది.

అడ్మిషన్లు పూర్తి అయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమకానున్నాయి. ఈ మేరకు విధి విధానాలను ఖరారు చేస్తూ ఈరోజు అర్ధరాత్రికి ప్రభుత్వం జీవో విడుదల చేయనుంది. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలను ప్రభుత్వం అమలు చేసిన విషయం తెలిసిందే. ఇక తల్లికి వందనం నిధుల విడుదల చేయాలన్న నిర్ణయంతో ఇచ్చిన మాటను నిలుపుకుంది కూటమి సర్కార్.

### మహిళా మణులకు కానుకగా: మంత్రి లోకేష్

విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా అమ్మలకు అభినందనలు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ . కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో మహిళా మణులకు కానుకగా తల్లికి వందనం పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. సూపర్ సిక్స్‌లో ముఖ్యమైన హామీ అమలు చేస్తూ సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చాలా సంతోషమన్నారు. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ 'తల్లికి వందనం' పథకం అందుతుందని తెలిపారు. 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు ప్రభుత్వం జమ చేయనుందన్నారు. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరే విద్యార్థులకూ తల్లికి వందనం ఇస్తామని తెలిపారు.

# రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మహిళలను గౌరవిస్తారని ఆశించడం అత్యాశలేనని లోకేష్ విమర్శించారు. మహిళలపై వైసీపీ నేతలు మాట్లాడుతున్న మాటలకు, పొదిలిలో మహిళలపై చేసిన దాడికి జగన్‌రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి నారా లోకేష్ డిమాండ్ చేశారు.

# అరెస్ట్‌కు రంగం సిద్ధం.. పరారీలో పేర్ని నాని, కిట్టు..!

(మొదటి పేజీ తరువాయి)

క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు ఉన్నతాధికారులు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టును పేర్ని నాని ఆశ్రయించారు. నకిలీ పట్టాల పంపిణీలో తన ప్రమేయం గానీ, తన కుమారుడు ప్రమేయం గానీ లేదని హైకోర్టులో పేర్ని నాని ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ గురువారం విచారణకు వచ్చే అవకాశముంది. సుమారు 10 వేలు నకిలీ పట్టాలను పంపిణీ చేసినట్లు పేర్ని నానిపై అభియోగం వినిపిస్తోంది.ఇప్పటికి పేర్ని నానికి సంబంధించిన గోడౌన్‌లో బియ్యం బస్తాల గల్లంతు అయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో ఆయన ఫ్యామిలీ పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన విషయం విధితమే.మరోవైపు గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎన్నికలకు ముందు ఆయన సైతం హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో నకిలీ ఇళ్ల పట్టాలు పంపిణి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వంలో రైతులకు అధిక ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఏరువాక కార్యక్రమంలో భాగంగా భూమి పూజ.. కాడెడ్లతో నాగలి పట్టుకొని హోం మంత్రి అనిత పొలం దున్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఉద్ఘాటించారు.

టెక్నాలజీకి అనుగుణంగా ఆధునీకీకరణ పరికరాలు కూడా రైతులకు అందజేస్తున్నామని హోంమంత్రి అనిత వివరించారు. నేడు డ్రోన్లను ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నామని ప్రకటించారు. పాడిపంటలతో ఏపీ సుభిక్షంగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత కోరుకున్నారు.

# మనుషులా? మృగాలా?

(మొదటి పేజీ తరువాయి)

కలిసిపోతారు. మహిళల విషయంలో జగన్‌రెడ్డి, సజ్జల, కొమ్మినేని తీరు అసహ్యంగా ఉంది. వైసీపీని, సాక్షి చానల్‌ను మూసేసే సమయం దగ్గర పడింది. సజ్జల రామకష్ణారెడ్డి సంకర జాతి అని వ్యాఖ్యానించడం మరింత దురదష్టకరం. జగన్, సజ్జల, సాక్షి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి' అని మంత్రి డిమాండ్ చేశారు.

### రాజధానిపై విషం కక్కుతున్నారు: మంత్రి కొండపల్లి



రాజధాని అమరావతిపై జగన్ తన మీడియాతో విషం కక్కిస్తున్నారని, దీన్ని రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సాక్షి డిబేట్‌లో అమరావతిపై చేసిన వ్యాఖ్యలను వైఎస్ జగన్, భారతిరెడ్డి ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. మంగళవారం విజయనగరంలో మాట్లాడుతూ... ఆ రోజున సాక్షిలో వచ్చిన డిబేట్‌ను పరిశీలిస్తే వైసీపీ నాయకుల ప్రోద్బలంతోనే కష్ణంరాజు ఆ వాఖ్యలు చేశారన్నారు. కొమ్మినేని కూడా వాటిని ఖండించకపోవడం ఏంటని ప్రశ్నించారు.

# రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు

**విశాఖపట్నం:** పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా తీరాన్ని ఆనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అలాగే రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. వీటి ప్రభావంతో రానున్న ఐదు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న 24 గంటల్లో ఒక మోస్తరు వర్షాలతోపాటు ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది.ఈ నేపథ్యంలో ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. అలాగే బాపట్ల, కష్ణ, గుంటూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. అయితే కష్ణాజిల్లాలోని గుడివాడ పట్టణంలో ఇవాళ(బుధవారం) అత్యధికంగా 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. అలాగే కైకలూరు, మచిలీపట్నం 7, ఏలూరు 6, నూజివీడు, భీమడోలు, రేపల్లెలో 5 సెంటీమీటర్లు, లేపాక్షిలో 4 సెంటీమీటర్లు వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది.

# మోడీతో కలిసే వారు కొవిడ్ టెస్ట్ చేయించుకోవాల్సిందే!

- కరోనా జాగ్రత్తలు తీసుకుంటున్న పీఎంఓ

**ఢిల్లీ, జూన్ 11:** దేశంలో కొవిడ్ తీవ్రత పెరుగుతోంది.ఈ వైరస్ బారిన పడినవారి సంఖ్య బుధవారానికి 7వేలు దాటింది. కేసులు పెరుగుతున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధానిని కలిసే మంత్రులు, ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంఓ సూచించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన అధికారిక తాజా డేటా ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, దిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కరోనా కొత్త వేరియంట్లపై భయాందోళనలు అవసరం లేదని.. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# పోలవరం, బనకచర్లతో రాయలసీమ అభివద్ధి: మంత్రి నిమ్మల

**కర్నూలు:** పోలవరం, బనకచర్ల ప్రాజెక్ట్‌లు పూర్తి అయితే రాయలసీమ పచ్చగా మారుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు (%వీఆఅఆడీవీతీ చీఆఎశ్రీ =ఎఆఆఎ%) వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని ఓర్వలేక వైసీపీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. పోలవరం, బనకచర్లను ఏపీ ప్రభుత్వం రూ.80 వేల కోట్లతో నిర్మించనుందని వెల్లడించారు. రాష్ట్రాన్ని వైసీపీ ఐదేళ్లు పాలించి.. ఖాళీ చిల్లుకుండ ఇస్తే, చంద్రబాబు ఆ చిల్లు పూడ్చి నింపే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు.

మంత్రి నిమ్మల రామానాయుడు కర్నూలు జిల్లాలో పర్యటించారు. పలు అభివద్ధి కార్యక్రమాల్లో మంత్రి నిమ్మల పాల్గొన్నారు. కల్లూరు మండలం తడకనపల్లెలో రూ.678.50 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించారు. రూ.141 లక్షలతో కర్నూలు - అనుగొండ రోడ్డు నుంచి దొడ్డిపాడు వరకు నిర్మించిన తారురోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా పాల్గొన్నారు. తడకనపల్లి గ్రామం మహిళలు దేశానికే గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు.

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ద్వాక్రా సంఘాలు తీసుకువచ్చి, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ఏపీ సీఎం చంద్రబాబుదేనని మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన తర్వాతే మహిళలకు పూర్తిస్థాయిలో స్వాతంత్రం వచ్చిందని అన్నారు. మహిళల ఆరోగ్య భద్రత కోసం దీపం పథకాన్ని సీఎం చంద్రబాబు తీసుకువచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే పెంచిన పెన్షన్ అందించామని వెల్లడించారు మంత్రి నిమ్మల రామానాయుడు.

రూ.1000లు పెన్షన్ పెంచడానికి జగన్‌కి ఐదేళ్లు పట్టిందని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కర్నూలు జిల్లాలో 2294 పనుల కోసం రూ.2014 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. జిల్లాను పారిశ్రామికంగా అభివద్ధి చేసేందుకు పలు కీలక పరిశ్రమలు తీసుకురావడం జరిగిందని చెప్పారు. 5653 హెక్టార్ల డ్రిప్‌ను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. రూ.3800 కోట్లు హంద్రీనీవా ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు వేగవంతం చేశామని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు.

గత ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా, తట్ట మట్టి కూడా తీయలేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మోటార్లను సైతం పూర్తి స్థాయిలో వాడుకోలేదని చెప్పారు. 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తుంటే, అందులో కర్నూలు జిల్లాకే 30 శాతం పోస్టులు కేటాయించారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# 50 నిమిషాలు.. 18 ప్రశ్నలు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన అక్రమాలు, నాణ్యతా లోపాలపై విచారణపై.. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రశ్నించారు. ప్రాజెక్టు రీ ఇంజినీరింగ్, ఆనకట్టల నిర్మాణం, ఒప్పందాలు, కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, నీటి నిల్వ తదితర అంశాలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నలు సంధించింది. సుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు, ముఖ్యంగా మేడిగడ్డ బ్యారేజీకి చెందిన కొంత భాగం కుంగిపోవడంపై ఆయనను ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మాజీ సీఎం కేసీఆర్.. వివిధ డాక్యుమెంట్లను జస్టిస్ పీసీ ఘోష్‌కు అందజేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఫైలును కూడా అందించినట్లు పేర్కొన్నాయి. ఇక, కేసీఆర్ విచారణ సందర్భంగా కమిషన్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### పార్టీ శ్రేణులకు అభివాదం..

విచారణ అనంతరం బయటకు వచ్చిన కేసీఆర్ తన కారులో ఎక్కి కూర్చుని భారీ సంఖ్యలో ఉన్న పార్టీ శ్రేణులకు అభివాదం చేశారు. కేసీఆర్ కారులోనే హరీశ్‌రావు కూడా ఉన్నారు. ఇక కేసీఆర్ బయటకు రాగానే జై కేసీఆర్.. జై తెలంగాణ అని పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నినాదాలు చేశాయి. ఉదయం 9.30 గంటల సమయంలో ఎర్రవల్లి నుంచి బయలుదేరిన కేసీఆర్ 11 గంటలకు బీఆర్‌కే భవన్‌కుచేరుకున్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పద్మారావు గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మహమూద్ అలీ బీఆర్‌కే భవన్‌లోకి వెళ్లారు.

### మొత్తం 114 మంది విచారణ..

కాగా, ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. ఇన్నాళ్లూ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో పాటు.. ఇటీవల మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావులను కూడా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సీపేజీ నేపథ్యంలో కాంగ్రెస్ సర్కారు గతేడాది మార్చిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం విదితమే.

### బీఆర్‌కే భవన్ వద్దకు భారీ సంఖ్యలో తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు..

కేసీఆర్‌కు మద్దతుగా రాష్ట్ర నలుమూలల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో బీఆర్‌కే భవన్ వద్దకు తరలివచ్చారు. కేసీఆర్‌కు మద్దతుగా జై కేసీఆర్.. జై తెలంగాణ అని నినాదాలు చేశారు. నినాదాలు చేయవద్దని వారించడంతో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యం అని నినాదాలు చేశారు.

### భారీగా పోలీసుల మోహరింపు..

బీఆర్‌కే భవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అటు సచివాలయం వైపు, ఇటు లిబర్టీ వైపు, ఆదర్శ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వైపు వేలాది మంది పోలీసులు మోహరించారు. ఎక్కడికక్కడ దారులను మూసివేయడంతో.. ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఫొటోలు తీస్తుండగా..తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై ఫొటో జర్నలిస్టులను పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్‌కే భవన్ వద్ద కవరేజీకి వెళ్లిన మీడియా ప్రతినిధుల పట్ల కొందరు పోలీసులు దురుసుగా ప్రవర్తించారు.

# దైవ సాక్షిగా వాస్తవాలు చెప్తానని ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్ కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కూడా కేసీఆర్ కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీం మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీం ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. తన విచారణలో భాగంగా కమిషన్ కేసీఆర్ ను 115వ సాక్షిగా విచారించింది. ఈ సందర్భంగా జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్ ను కూడా కమిషన్‌కు అందజేశారు.

# నిరంతర యజ్ఞంగా టీటీడీ అన్నప్రసాద వితరణ

- దాతల రూ.44 లక్షలతో రోజంతా అన్నప్రసాదం
- రోజుకు 2.5 లక్షల మందికి అన్నప్రసాద వితరణ



తిరుమల, జూన్ 11(మనం న్యూస్): తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు టిటిడి నిరంతర యజ్ఞంగా అన్నప్రసాద వితరణ ఉచితంగా చేస్తోంది. 1985, ఏప్రిల్ 6న శ్రీవేంకటేశ్వర నిత్యాన్నదానం పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారకరామారావు చేతులమీదుగా టిటిడి ప్రారంభించింది. తదుపరి 1994, ఏప్రిల్ 1న శ్రీవేంకటేశ్వర నిత్యాన్నదానం ట్రస్టుగా, తర్వాత దీనిని శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుగా నామకరణం చేశారు. మొదటగా తిరుమలలో కల్యాణకట్ట ఎదురుగా గల పాత అన్నదానం కాంప్లెక్స్లో అన్నదానం జరిగేది. ఇప్పటి వరకు శ్రీ వైంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు దాతలు దాదాపు రూ. 2,190 కోట్ల విరాళాలను అందించారు. ఎందరో దాతలు ఇచ్చిన నిధులతో నిర్విరామంగా అన్నప్రసాద వితరణ సాగుతోంది.

వ్యక్తిగతంగా దాతల పుట్టిన రోజు, దాతల కుటుంబ సభ్యుల పేర్లతో, దాతల ట్రస్ట్ లు, కంపెనీల పేరుతో రూ.44 లక్షలు అందించవచ్చు. శ్రీవారి పుట్టిన రోజు అయిన శ్రవణా నక్షత్రం, శ్రీ పద్మావతీ అమ్మవారి పుట్టిన రోజు అయిన ఉత్తరషాడ నక్షత్రం, పంచమితీర్థం, వైకుంఠ ఏకాదశి, శ్రీవారి, శ్రీపద్మావతీ అమ్మవారి ప్రత్యేక రోజులలో కూడా దాతలు విరాళంగా అందించవచ్చు. రూ. 44 లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులు ప్రత్యేకంగా అన్నప్రసాదాలు వడ్డించే అవకాశాన్ని టిటిడి కల్పించింది. విరాళం అందించే దాతల పేరును తిరుమల వెంగమాంబ అన్నప్రసాద భవనంలోని డిస్ ప్లే బోర్డులో ప్రదర్శిస్తారు. అదేవిధంగా ఒకరోజు అన్నప్రసాదాలను వడ్డిస్తారు. ఒక రోజు పూర్తిగా అన్నప్రసాద వితరణ రూ.44 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా ఉదయం అల్పాహారం కోసం రూ.10 లక్షలు, మధ్యాహ్నం భోజనం కోసం రూ.17 లక్షలు, రాత్రి భోజనం కోసం రూ.17 లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తారు. తిరుమల, తిరుపతి, ఒంటిమిట్టలోని టిటిడి అన్నప్రసాదాలు వితరణ కేంద్రాల నుండి రోజుకు ఉదయం, మధ్యాహ్నం, రాత్రికి సుమారు 2.5 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు.

దాతలు రూ.44 లక్షలు అన్నప్రసాద వితరణకు విరాళం అందిస్తే, ఆ రోజంతా తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -1లోని 20, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ - 2లోని 31 కంపార్ట్మెంట్లు, నారాయణగిరిలోని 9 కంపార్ట్ మెంట్లు, ఏటీసీ, ఎంబీసీ, టిబీసీ, పీఏసీ - 2, పీఏసీ - 4 కేంద్రాలు, శిలాతోరణం, కృష్ణతేజ వరకు బయటి క్యూలైన్లు, తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం కాంప్లెక్సులు, శ్రీగోవిందరాజ స్వామి ఆలయ అన్నప్రసాదరణ వితరణ కేంద్రం, రుయా ఆస్పత్రి, స్విమ్స్, మెటర్నిటి ఆస్పత్రి, బర్డ్, ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రి, తిరుచానూరులోని అన్నప్రసాద భవనం, ఒంటిమిట్టలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాద వితరణ చేస్తారు. ప్రతి రోజూ టిటిడిలో అన్నప్రసాదాల తయారీ, పంపిణీకి సుమారు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పనిచేస్తున్నారు. అన్నప్రసాదాలు విభాగంలో పలువురు శ్రీవారి సేవకులు సేవలు అందిస్తున్నారు. తద్వారా భక్తులు నుండి టిటిడి అన్నప్రసాదం విభాగం విశేష ఆదరణ పొందుతోంది.



## తిరుమలలో వైభవంగా జ్యేష్ఠాభిషేకం

- స్వర్ణ కవచంలో మెరిసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి

తిరుమల, జూన్ 11(మనం న్యూస్): తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం బుధవారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్పస్వామివారు బంగారు కవచంలో పునర్ దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఉభయ నాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. శ్రీమలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపనతిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి స్వర్ణ కవచ సమర్పణ వేడుకగా జరిగింది. అనంతరం సహస్రదీపాలంకార సేవలో స్వామి, అమ్మవార్లు బంగారు కవచంలో దర్శనమిచ్చారు. ఆ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్స్వామి, చిన్నజీయర్స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, పేష్కార్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


## సోలార్ ప్లాంట్లపై రైతులకు అవగాహన కల్పించాలి




సూర్యాపేట, జూన్ 11 (మనం ప్రతినిధి): అటవీ హక్కుల ద్వారా పట్టా పొందిన గిరిజన లబ్ధిదారులకు సోలార్ ప్లాంట్స్తో సాగునీరు అందించుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఇందిరా సౌర గిరిజల వికాసం పథకమును ప్రవేశ పెట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. కె.శంకర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆధ్వర్యములో కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పథకాన్ని సత్వరమే అమలు కొరకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మటంపల్లి, పాలకీడు, చింతలపాలెం మండలాలలో అటవీ భూములు పొందిన గిరిజన రైతులు ఉన్నారని సోలార్ విద్యుత్ పై రైతులకు అవగాహనపరిచి ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ కుమార్, జిల్లా భూ గర్భ జల శాఖ అధికారి బాలు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా రవాణా శాఖ అధికారి, జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ శాఖ అధికారి నాగయ్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మటంపల్లి, పాలకీడు, చింతలపాలెం మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి



కరీంనగర్, జూన్ 10(మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకు న్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, బుధవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా రీజినల్ మేనేజర్ బి.రాజు కి వినతి పత్రం అందజేశారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్ మచ్చ రమేష్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 10 లక్షలకు పైగా పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెను భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ. 400 ఉన్న బస్ పాస్ చార్జీని రూ.600లకు పెంచుతూ 3నెలల ప్యాకేజీని రూ.1200 నుంచి రూ.1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపారన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్లను ఇవ్వకుండా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఇప్పుడు బస్ పాస్ చార్జీలను పెంచడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీల పెంచారు. అదే విధంగా స్కాలర్షిప్లను కూడా పెంచాలని, ఆర్టీసీలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన 20 శాతం బస్సు చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సమాజంలో విలువను పెంచేది.. సొంతిల్లే...

- ఎమ్మెల్యే మురళీ మోహన్



చిత్తూరు, జూన్ 11, మనం న్యూస్: అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ రికార్డులను పరిశీలించి ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం ఏ.గొల్లపల్లిలో పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు శాసనసభ్యులు డా. కె.మురళీ మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులను గుర్తించి ప్రభుత్వ రికార్డులను పరిశీలించి ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పట్టాల పంపిణీ తో ఇల్లు లబ్ధిదారుల సొంతం అయ్యిందన్నారు. పట్టాకు సంబంధించిన వివరాలు ఆన్ లైన్ నందు నమోదు కావడం జరుగుతుందన్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పూతల పట్టు ఎంఎల్ఏ మాట్లాడుతూ నియోజకవర్గం తవణంపల్లి మండలం ఏ గొల్లపల్లిలో గత 25 సం. ల నుండి ఇంటి పట్టాలు లేని వారిని గుర్తించి దాదాపు నెల రోజులలో 47 మందికి ఇంటి పట్టా మంజూరు చేయడం జరుగుతున్నదని, ఇంటి పట్టాల మంజూరులో జిల్లా కలెక్టర్ చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఇల్లు నిర్మించుకుని పట్టా పొందని వారికి ఇంటి పట్టా మంజూరు చేయడంతో ఇల్లు పూర్తిగా వారి సొంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంతో కుటుంబానికి ధైర్యం, భరోసా ఉంటుందన్నారు. స్వంత ఇల్లు సమాజంలో విలువను పెంచడంతో పాటు కష్టకాలంలో అండగా ఉంటుందన్నారు. పూతలపట్టు నియోజకవర్గం ఎస్సి సామాజికవర్గ ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. శ్మశానానికి భూమి కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో తవణంపల్లి తహశీల్దార్ సుధాకర్, సర్పంచ్ ప్రవీణ్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర చందనం ముద్దాయిపై పీడీ యాక్ట్

- ఎర్ర చందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న టాస్క్ ఫోర్స్



తిరుపతి, జూన్ 11(మనం న్యూస్): ఎర్ర చందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న తమిళనాడుకు చెందిన అజిత్ బాబు ఎలియాస్ అజిత్ పై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అములులో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, నమోదైన కేసులను నిరూపించే విధంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గత ఐదేళ్లుగా 10కంటే ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న అజిత్ బాబు ఎలియాస్ అజిత్ (22)పై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, అతనిపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తి ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితుడిని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే అనేక మందికి శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాకు ప్రయత్నించి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. స్మగ్లర్లకు శిక్ష పడటంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేసుకో పడతాయని తెలియజేసారు.

## భూ భారతిలో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్కు వినతి**



రామగుండం, జూన్ 11(మనం న్యూస్): పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం, పొట్యాల గ్రామ పంచాయతీ ఆఫీస్ వద్ద జరిగిన భూ భారతి కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఇ నరేష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ ధరణి పేరుతో చేసిన భూ సర్వేలో సర్వే నంబర్లు, ఇంటిపేర్లు, ఇంటి యాజమానుల పేర్లు, పహానీలో రైతుల పేర్లు తప్పులు పడి అవకతవకలు జరిగి చాలా భూములు పరిష్కారం కాక పెండింగులో నిరుపయోగంగా ఉన్నాయని వాటిని సరిచేసి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## డివిజన్ల పునర్ వ్యవస్థీకరణ తీరుపై సమీక్ష

- పురపాలక ప్రాంతీయ సంచాలకుడు (వరంగల్) షాహీద్ మసూద్



రామగుండం, జూన్ 11(మనం న్యూస్): రామగుండం నగర పాలక సంస్థ 60 డివిజన్లుగా విభజించిన నేపథ్యంలో వార్డుల పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న తీరును పురపాలక ప్రాంతీయ సంచాలకుడు (వరంగల్) షాహీద్ మసూద్ పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థ వార్డుల విభ జన ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న ఆయన బుధ వారం నగర పాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శిం చి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసి) అరుణ శ్రీ తో భేటీ అయ్యారు. వార్డుల విభజనకు సంబంధిం చి ప్రజల నుండి వస్తున్న సలహాలు, సూచనలు, ఆక్షేపణల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, పట్టణ ప్రణాళికా విభాగం, రెవెన్యూ విభాగం అధికారులతో సమావేశమై వార్డుల విభజన ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. పట్టణ ప్రణాళికా విభాగం రూపొందించిన డివిజన్ మ్యాపులను పరిశీలించారు. అనంతరం మ100 రోజుల కార్యాచరణ ప్రణా ళికలో చేపడుతున్న కార్యకలాపాలను సమీక్షించారు. 3వ డివిజన్లో 100 రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, పట్టణ ప్రణాళికాధికారి నవీన్, రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు శంకర్ రావు, ఖాజా సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి, కిరణ్ పాల్గొన్నారు.

### తాగు నీటి స్వచ్ఛతపై క్లోరిన్ పరీక్షలు

100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కాలువల్లో పూడిక తొలగింపు పనులతో పాటు తాగు నీటి స్వచ్ఛత గుర్తించడానికి బుధవారం వివిధ చోట్ల క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. ఎన్టీపీసీ, న్యూ పోరట్ పల్లి నుండి ర్యాలీగా బయలుదేరి మేడిపల్లి సెంటర్ వరకు వార్డు అధికారులు, సానిటరీ జవా న్లు, స్వశక్తి మహిళలు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే ప్రక్రియతో పాటు కుక్కల నుండి రక్షణ పొందడానికి ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై కరప త్రాలతో ఇంటింటా అవగాహన కల్పించారు. అనం తరం మానవ హారంగా ఏర్పడి 100 రోజుల కార్యా చరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనొతరం గౌతమి నగర్ వారాంతపు సంతలో డిప్యూటీ కమిషనర్ నేతృత్వంలో వీధి వ్యాపారుల సంక్షేమం గురించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మెప్మా సిబ్బంది వివరించారు. పిఎం స్వనిధి పథకం ద్వారా సబ్సిడీ రుణం పొంది వ్యాపారం మెరుగుపరుచుకోవాలని సూచించారు. వార్డు అధికారి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఊర్మిళ, శ్వేత, సమంత, జవాన్ సంపత్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మంచిర్యాల నగరపాలక సంస్థ డివిజన్లలో సవరణలు చేయాలి



మంచిర్యాల, జూన్ 11(మనం న్యూస్): మంచిర్యాల నగరపాలక సంస్థ 60 డివిజన్లో గల మార్పుల సవరణలు చేయాలని మంచిర్యాల భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణ అధ్యక్షుడు అమెరి శెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మంచిర్యాల నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ టి శివాజీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచిర్యాలలోని 60 డివిజన్ల ప్రజలకు కనీస సమాచారం, అవగాహన కల్పించకుండా అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి ఇష్టం వచ్చిన రీతిగా డివిజనల్ మార్చి ఒక్క డివిజన్లో ఉన్న ఏరియాను ఎలాంటి సమాచారం లేకుండా మరొక పక్క డివిజన్ కు లేదా దూరంగా ఉన్న డివిజన్లో చేర్చడం దారుణమన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రజలు పొందే కనీసం మౌలిక సదుపాయాలను కోల్పోయే ప్రమాదం ఉందని, దీన్ని భారతీయ జనతా పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తూ రాబోయే కొత్త డివిజన్ సవరణ లిస్టులో ప్రజల అభిప్రాయం మేరకు ఈ మంచిర్యాల 60 డివిజన్ల పరిధిలో ఏరియాలను ఏ డివిజన్కు సంబంధించిన ఏరియాను అదే డివిజన్ పరిధిలోనే పొందుపరచాలని కోరుతున్నామన్నారు. ఆ వివరాలు.. 39వ డివిజన్లో ఇంటి నెంబర్ 23-225/1 నుంచి 42/ఏ /2 వరకు శ్రీకృష్ణ నగర్, సొన్నంబటివాడ 38వ డివిజన్లో చేర్చాలన్నారు. మంచిర్యాల పట్టణం 18 మా బ్లాకు ఇంటి నెంబర్లు 45,46 వార్డుల్లో ఉన్నాయని, కానీ, ఇందులో ఇంటి నం. 18- 409 నుంచి 18-412 వరకు ఏ డివిజన్లో వస్తా యో స్పష్టంగా లేదన్నారు. 49 మా డివిజన్ వార్డు ను ఇస్లాంపూర ఏరియా బదులుగా గౌతమి నగర్ ఇస్లాంపూర్ గా పెట్టాలని అలాగే ఇంటి నం. 12-1 నుంచి 12-4 వరకు 500 వార్డులో ఉన్న 109 ఓటర్లను 49వ వార్డులో కలపాలన్నారు. 55వ వార్డు డివిజన్లో ఉన్న ఇంటి నం. 26-63 నుంచి 26-98 అలాగే 26-193 నుంచి 26-249/1కి బదులుగా 27-210 నుంచి 27-300/2లో కనపడాలని కోరారు. 56వ డివిజన్ వార్డులో 24-85/2 నుంచి 27-209/13-1కి బదులుగా 26-63 నుంచి 26-98 అలాగే 26-193 నుంచి 26-247/1 నీ కలపాలని కోరినట్లు నాయకులు తెలిపారు.


## కేసారం గ్రామంలో కలెక్టర్ విస్తృత పర్యటన

- 24 నం. చౌక దుకాణం పరిశీలన
- పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ



సూర్యాపేట, జూన్ 11(మనం ప్రతినిధి): సూర్యాపేట మండల పరిధిలోని కేసారం గ్రామంలో బుధవారం,24 నెంబర్ చౌక దుకాణం, అంగన్వాడి కేంద్రం, పల్లెదవా ఖానలను కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ ఆకస్మికంగా పరిశీలించారు. అలాగే గ్రామంలోని రైతు వేదికలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. గ్రామంలోని 24వ నెంబర్ చౌకధుఖాన్ని సన్న బియ్యం పంపిణీ వివరాలను డీలర్ గొర్ల గన్నారెడ్డి అడిగి తెలుసుకున్నారు. షాపు లో మొత్తం 735 రేషన్ కార్డులు ఉన్నాయని డీలర్ కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఉన్న 610 రేషన్ దుకాణాలకు 17,577 ఎంటిఎస్ల సన్న బియ్యం పంపిణీ కొరకు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ పేర్కొ న్నారు. అనంతరం, కేసారం గ్రామంలోని రైతు వేది కలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ దరఖాస్తు ల స్వీకరణ కేంద్రం కలెక్టర్ పరిశీలించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టి న భూభారతి నూతన రెవెన్యూ చట్టంలో భాగంగా గ్రామస్థాయిలో రెవెన్యూ సంబంధించి భూ సమస్య లను పరిష్కరించేందుకు రెవెన్యూ సంస్థలు నిర్వహిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. జూన్ 20వ తే దీ వరకు కొనసాగే ఈ రెవెన్యూ సదస్సులలో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నో సం వత్సరాలుగా పెండింగులో ఉన్న సమస్యలను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపా రు.

## సుస్వర మాంత్రికుడు!



అతని
కవితా పాదాలు మృదువుగా
ఆర్ట్స్ కాలేజీ మెట్లెక్కుతుంటే
కాలం ఒత్తిగిలి వెంట నడిచేది!

తరగతి గది క్రిక్కిరిసిన
బహిరంగ సభలా ఉండేది
అతను మంత్రించి విసిరే మాటల కోసం
మా చెవులు పెను చేటలయ్యేవి!

పంచేంద్రియాలనొక్కటి చేసి
'ఎంకివంటి పిల్ల లేదోయ్ లేదోయ్'
నండూరి హృదయావిష్కరణ చేస్తుంటే
హంసతూలికా తల్పంపై ఊరేగినట్లుండేది!

అది శ్రీ శ్రీ మహా ప్రస్థానమైనా
పెద్దన మను చరిత్ర ప్రబంధమైనా
ఒక్కసారి పాఠం వింటే చాలు
పరీక్షలకు మేం సిద్ధమన్నట్లే!

అతని స్వర విరామం కోసం
కిటికీ పక్కన గాలి ఊపిరి బిగపట్టేది
మాట పాట మణిప్రవాళ ప్రవాహమై
విన్న పాఠమైనా వింత కాంతులీనేది!

అతను పాట రాసినా
ఏక ధాటిగా పాఠం చెప్పినా
తపో సంపదంతా ధారబోసి
మమ్మల్ని కవితానురక్తుల్ని చేసేది!

అతను మహా కవి సినారె
అతనిది నిండు మనంబు
మాట నవనీత తుల్యంబు
మరుపు రాని సుస్వర మాంత్రికుడతడు!!

- కోట్ల వెంకటేశ్వర రెడ్డి
9440233261

# తెలుగు భాషా నిర్వచనం - సినారే



అతని వాదం సామ్యవాదం, అతని వచనం బహుజన వచనం. అతనికి కవిత రాయకపోతే ఏసీ గదిలో కూర్చున్నా ఉక్క పోస్తుంది, ఊసుపోక ఊరకనే కూర్చుంటే ఊపిరి ఆడడం లేదనిపిస్తుంది, విదేశాల నుంచి విమానాశ్రయంలో దిగి నేరుగా విశ్వవిద్యాలయ తరగతి గదిలోకి సమయానికి రావడం అతని ప్రత్యేకత. ఒక్క విద్యార్థి ఉన్నా100 మందికి చెప్పినట్టుగా బోధించే నిబద్ధత క్రమశిక్షణ కలిగిన ఆచార్యులు. సమావేశ మందిరంలో చరవాణి మోగితే అవతల పారేస్తానని చెప్పిన ఆ ప్రసంగీకుడి పేరే సింగిరెడ్డి నారాయణరెడ్డి

మబ్బుకు మనసు కరిగి నీరైనా, మనసుకు మబ్బు ముసిరి కన్నీరైనా, మనుషులు పదుగురు కూడితేనే ఒక ఊరు అవుతుందని మానవత్వాన్ని చాటుతాడు. ఏ రాపిడి లేకుండా వజ్రం మెరవదని ఏ అలజడి లేకుండా సంద్రం కూడా నిలవదని తన కవితా ప్రపంచాన్ని సృష్టించిన విశ్వంభరుడు సినారె.

సినారేగా ప్రసిద్ధి చెందిన సింగిరెడ్డి నారాయణరెడ్డి గారు జూలై 29,1931 సంవత్సరంలో సిరిసిల్ల జిల్లాలోని హనుమాజీపేటలో మల్లారెడ్డి బుచ్చమ్మ దంపతులకు జన్మించారు.

సిరిసిల్లలో ఉర్దూ మీడియంలో 5వ తరగతి వరకు చదివి 6 నుండి 10 వరకు కరీంనగర్, హైదరాబాద్ చాదర్ఘాట్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బి ఏ ఉర్దూ, ఎం ఏ తెలుగు, 'తెలుగులో ఆధునికాంధ్ర కవిత్వం సంప్రదాయాలు ప్రయోగములు' అనే సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించి డాక్టరేట్ పొందారు.

తెలుగు సాహిత్యంలో మొదటి జ్ఞానపీఠం విశ్వనాథ వారి 'శ్రీమద్రామాయణ కల్ప వృక్షా'నికి (1971) అయితే తదుపరి 17 సంవత్సరాలకు (1988) లో తెలుగు సాహిత్యంలో విరబూసిన రెండవ జ్ఞానపీఠ అవార్డు 'విశ్వంభర' కావ్యానికి సినారే రూపంలో తెలుగు వారి ఖ్యాతిని దశ దిశలా వ్యాపింపజేసింది. తెలుగు కవులలో మొట్టమొదటి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన ఘనత కూడా సినారెకు దక్కింది.

**చిన్నఝరం గిరులు దూకి**
**జీవనదిగ మారినట్లు**
**బీజం మట్టిపొర చీల్చి**
**భూజంగా మారినట్లు**
**చుక్క ఎదిగి ఎదిగి**
**పూర్ణ సుధాంశునిగ మారినట్లు**
**పరమాణువు పెరిగి**
**మహాపర్వతముగ మారినట్లు**
**సరసి మహాతపమొనర్చి**
**సంద్రంగా మారినట్లు**
**క్రమముగ ఆ వామనుడు**
**విరాణ్మూర్తిగ మారినట్లు**
**పిన్ననాటి ఒక సినారె**
**విశ్వ కవనమూర్తి యయ్యె**

'ఎడారి దిబ్బలు దున్నితే ఫలమేముందనకు
ఇసుక గుండెలు పగిలితే అది పైరవుతుంది 'అని తెలుగు గజల్ వినిపించినా ,

'కరగనిదే కొవ్వొత్తికి కాంతి ఎలా పుడుతుంది, చెక్కనిదే శిల కడుపున శిల్పం ఎలా పుడుతుంది' అని ప్రపంచ పదులతో ప్రశ్నించినా అది సినారెకే చెల్లింది. కవిత్వం అంటే పదవుల కోసం పైసల కోసం రాసేది కాదని, అది రాయలేని నాడు చనిపోవడం ఖాయమని చెప్పి బ్రతికి ఉన్న చివరి వరకు కవిత్వం రాసిన అవిశ్రాంత సాహిత్య పిపాసి సినారే.


ఆధునిక కవిగా, వక్తగా, ప్రయోగ శీలిగా, బహుభాషా వేత్తగా, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన కవి సినారే. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా ఎన్నో పుస్తకాలను ఇతర భాషల నుండి తెలుగులోకి అనువదింపజేసి ముద్రించారు. తెలుగు భాషా నిఘంటువులను, కరదీపికలను వెలువరించారు.

చేతగానితనం ఉంటే జాతకాన్ని నిందించొద్దని
కలం రాయలేకుంటే కాగితాన్ని నిందించొద్దని
సమాజంలో పోటీపడే తత్వంతో మనల్ని మనం ఉత్సాహపరచుకోవాలని లేకపోతే ఓడిపోతామని హెచ్చరించారు.

'మనిషిని బద్ధకం ఓటమిపాలు చేస్తుందనీ ముడుచుకుని పడుకుంటే పుట్టేది మూలుగే'అని సూర్యుడు కూడా 12 గంటల మొద్దు నిద్రతో బద్ధకస్తుడి లాగా తయారయ్యాడని చెప్పి బద్ధకస్తులను మేల్కొల్పాడు సినారే.

శబ్ద ప్రయోగాన్ని వాక్య ప్రయోగాన్ని ప్రతి కావ్యంలో తెలుగుదనం ఉట్టిపడేటట్టుగా రాయడంలో తనకు తానే సాటి అని 'కర్పూర వసంతరాయలు' నిరూపించింది అభ్యుదయ, భావ కవిత్వము, గజల్‌లను ఎక్కువగా రచించిన సినారే తన ముందుతరాల కవులను ప్రాతిపదికగా(శ్రీశ్రీ,గురజాడ) వారికి కొనసాగిం పుగా తన కవిత్వాన్ని రచించారు. సంప్రదాయం అనేది మన పూర్వీకులు మంచిని పెంచి మనకు పంచిన జీవన విధానం అని దానిని గౌరవించడం మన బాధ్యత అని

'అంత కడవెడు పాలపైన ఒక్కింత మీగడ పేరినట్లుగా మనకు మిగులను గతము లోపలి మంచి అది యే సంప్రదాయమని' చెప్పారు.



తెలుగు జాతి మనది నిండుగా వెలుగు జాతి మనది అని చెప్పిన విశాలాంధ్రవాదిగా ఉన్న సినారే కాల క్రమేణ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు వెన్నుదన్నుగా నిలిచి 'తెలుగు జాతి మనది రెండుగా వెలుగు జాతి మనది' అన్నారు.

కవిత్వానికి విద్యా గంధం అవ సరం లేదని అది జానపదుల కలల కౌగిలిలోంచి కూడా పుట్ట గలదని వివరించారు.

తాను కవిగానే కాక సినీ గేయ రచయిత గా కూడా ఎన్నో పాటలను తెలుగు సినీ లోకానికి అందించారు.స్వభాష సంస్కృతిని కాపాడుకోవాలని తద్వారా తన తల్లిని కుటుం బాన్ని కాపాడుకునే సంతృప్తి కలుగుతుందని ఆశించారు. ఆ బాధ్యత వర్తమాన కవులు,రచయితలపై ఉందన్నారు.

'పరుల కోసం పాటుపడని నరుని బతుకు దేనికని?
మూగ నేలకు నీరందివ్వని వాగు పరుగు దేనికని?
జల్లుకు నిలవని ఎండకు ఆగని చిల్లుల గొడుగు దేనికని?
పద పదమంటూ పదములేగానే కదలని అడుగు దేనికని?'
అంటూ మనుషులలో ఆశవహ దృక్పథాన్ని పెంపొందించాడు.

సినారే నాగార్జునసాగరం, కర్పూర వసంతరాయలు, మధ్య తరగతి మందహాసం, ద్విపదులు, ప్రపంచపదులు, నడక నా తల్లి, కాలం అంచు మీద కలం సాక్షిగా, రష్యాలో 10 రోజులు, పాటలో ఏముంది నా మాటలో ఏముంది, మొదలగు 70 కి పైగా కావ్యాలు రాశారు.

అధికార భాషా సంఘం అధ్యక్షునిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం మరియు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, వైస్ ఛాన్సలర్ గా రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక భాష వ్యవహారాల సలహాదారునిగా, పదవులకు వన్నెతెచ్చాడు. సినారే 'మంటలు మానవుడు' కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. 1992 సంవత్సరంలో భారత ప్రభుత్వం 'పద్మభూషణ్' తో సత్కరించిందితాను మధనపడి నిదుర చెడి తెలుగు సాహితీ చరిత్రను అందలమెక్కించి సౌందర్యా త్మకమైన సందేశాత్మకమైన రచనలు చేసితెలుగు భాష కు నిర్వచనంగా మారిన సినారే పేరు మీద తెలంగాణ ప్రభుత్వం సాహితీ పురస్కారాలు ఇవ్వడమే అతనికి ఇచ్చే ఘనమైన నివాళి.

**(జూన్ 12 సినారె వర్థంతి సందర్భంగా)**

- డా. మెంతబోయిన సైదులు
90109 10956

# బాలకార్మికుల్ని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుదాం




బాల్యం ఓ అద్భుతమైన వరం. బాల్యం గుర్తుకొస్తే చాలు భారమైన మనసు తేలికవుతుంది. బాల్యం ఆనాటి జ్ఞాపకాలను మనసులో నుంచి మరో మారు మన కళ్ళముందు నిలుపుతుంది. ప్రకృతితో సహా అందరి ప్రేమకు అర్హమైన వారు పిల్లలు మాత్రమే. బాలలంటే బడి పిల్లలే కానక్కర్లేదు. ఇలా ఎన్నో ఏళ్ల నుండి జాతిని సవాలు చేస్తున్న అతి పెద్ద సమస్య బాల కార్మికుల సమస్య. బాల కార్మికుల సమస్యకు అసలు కారణం పేదరికం.పేదరికమే పిల్లలకు శాపంగా మారి పిల్లలు చదువుకోవాల్సిన వయసులో పనికి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తల్లిదండ్రులు తమ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పిల్లల యొక్క తాత్కాలిక సంపాదనను ఆశించి వారి మీద ఆధారపడడం వల్ల చిన్నారుల బంగారు భవిష్యత్తు పనులకే పరిమితమవుతుంది. ఈ సమస్య సామాజిక, ఆర్థిక పరిస్థితులతో ముడిపడి ఉన్నందువల్ల ఇంకా నిరక్షరాస్యత, దారిద్రంతో కూడుకొని ఉన్నందువలన పరిష్కారం లభించడం లేదు.

ఇలా రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి, దానికి తోడు నిరక్షరాస్యత, అన్ని తెలిసినట్లు ఉండి అజ్ఞానంలో ఏమి తెలియకపోవడం. ఇలా అనేక కారణాలవల్ల లక్షలాది మంది బాలలు చదువుకోవాల్సిన వయసులో విద్యను అభ్యసించలేక పోతున్నారు, మరి కొంతమంది చనిపోతున్నారు అని ఇంటర్నే షనల్ లేబర్ ఆర్గనైజేషన్ చట్టం తెలియజేసింది. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేనంతగా బాల కార్మిక వ్యవస్థ మనదేశంలోనే ఉంది అని ఐ.ఎల్. ఓ నిర్వహించిన ఓ సర్వేలో స్పష్టం చేసింది.

ఇలా చిన్న వయసులోనే కష్టజీవులుగా మారితే పిల్లల మానసిక,శారీరక పరిస్థితి దెబ్బతింటుంది. చిన్న వయసులో పనులకు వెళ్లడంతో కాలుష్యాల నుండి ఎలా రక్షించుకోవాలనే కనీస అవగాహన లేక ఆరోగ్యాన్ని కోల్పోతారు. మైనింగ్ తవ్వ కాలు జరిగే చోట ఆక్సిజన్ లెవెల్స్ బాగా తక్కువగా ఉంటాయి. అందులో పిల్లలు పని చేయడం వల్ల తక్కువగా ఉన్న ఆక్సిజన్ పిల్లల పీల్చుకోలేక పోతారు. ఎందుకంటే పిల్లలకి రెస్పిరేటరీ సిస్టం కూడా తక్కువగా ఉంటుంది. బడిలో సాగాల్సిన చిన్నారుల జీవితాలు బొగ్గు గనుల్లో మసి అవుతున్నాయి. పుస్తకాలు మోయాల్సిన చిన్నారులు బతుకు భారాన్ని మోస్తున్నారు.

ఎందుకిలా జరుగుతుంది? తల్లిదండ్రుల నేరమా, ప్రభుత్వ వైఫల్యమా? దేశంలో 45 శాతం మంది 18 ఏళ్ల లోపు కార్మికులు. వీరిలో 23 శాతం మంది బాల కార్మికులే ఉన్నారని




అధ్యయనాలు చెబుతున్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో అయితే ఈ బాల కార్మికుల సంఖ్య లక్షల్లోనే ఉంటుంది. వీరిలో హోటళ్ళ లో పనిచేసే వారుగా, క్లీనర్లుగా, పాలేర్లుగా, కిరాణా షాపుల్లో, మెకానిక్ షాపుల్లో, బొగ్గు గనుల్లో.. ఇలా ఒక చోట ఏమిటి ప్రతి చోట బాల కార్మికులు కనపడుతూనే ఉంటారు. బాల కార్మికులుగా, దళారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్నారు. ఫుట్ పాత్‌లే వీరికి అమ్మ ఒడి, చెట్టు పుట్టలే వీరికి నాన్నలా లాలిస్తున్నాయి.

ఇటువంటి చిన్నారుల కోసం 1956లో బాల కార్మికుల నిర్మూలనకు యునైటెడ్ నేషనల్ ఆర్గనైజేషన్ ప్రత్యేకంగా ఒక రోజు కేటాయించింది. వేసవి సెలవుల తర్వాత స్కూల్లు తిరిగి ప్రారంభిస్తారు కాబట్టి దీనికి దగ్గరలో ఉండేలా జూన్ 12న బాల కార్మికుల దినోత్సవం వచ్చేలా ప్లాన్ చేసి మరి యూ. ఎన్.ఓ ఈ రోజును కేటాయించింది. ప్రతి ఏడూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నా కూడా బాల కార్మికులు ఏమాత్రం తగ్గలేదు. బాల కార్మికులు మనకు ప్రతిరోజు ఎక్కడో అక్కడ కనిపిస్తూనే ఉంటారు. ఈ చిన్నారుల్ని కదిలిస్తే తినడానికే తిండి లేదు ఇక చదువు సంగతి ఏం ఆలోచిస్తాం? అంటున్నారు. దీంతో బాల కార్మికుల సమస్య గురించి అధ్యయనం చేసి చేపట్టవలసిన చర్యలను సిఫార్సు చేయవలసిందిగా 1979లో గురుపాద స్వామి ఆధ్వర్యంలో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సమస్యను కూలంకుషంగా అధ్యయనం చేసి కొన్ని వివరణాత్మకమైన సిఫార్సులను కూడా గురుపాదస్వామి కమిటీ చేసింది. ఈ సిఫార్సుల ఆధారంగా 1986లో బాల కార్మిక వ్యవస్థ నిషేధం, నియంత్రణ అనే చట్టాన్ని చేశారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఐక్యరాజ్యసమితి ప్రత్యేక విభాగమైన అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ 2002లో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని ప్రారంభించింది.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాల కార్మికుల దయనీయ స్థితిని గుర్తించి వారి జీవితాలను బాగుపరచడం కోసం చర్యలను అమలుపరచి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం. అన్ని వయసుల బాల కార్మికులకు నాణ్యతతో కూడిన విద్యను అందజేయడం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాల కార్మికులను గుర్తించి వారికి అన్ని వసతులు కల్పించి సంపూర్ణ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడమే లక్ష్యంగా ప్రతి ఏటా జూన్ 12న నిర్వహించే బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవంలో చర్చించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాలు, యాజమాన్యాలు, కార్మిక సంస్థలు, పౌర సమాజంతో పాటు లక్షలాది మంది ప్రజలు పాల్గొంటారు. భారతదేశంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం భారత రాజ్యాంగంలోని 24వ ఆర్టికల్ తో పాటు 'ద ఫ్యాక్టరీస్ యాక్ట్ ఆఫ 1948, చైల్ లేబర్ యాక్ట్ ఆఫ్ 2000, ది రైట్ ఆఫ్ చిల్డ్రన్ టు ఫ్రీ ఎడ్యుకేషన్ యాక్ట్ 2009, వంటి ఎన్నో చట్టాలు అమలులోకి తెచ్చారు.

అలాగే 2015 జూన్ 12 ను ప్రపంచవ్యాప్తంగా బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం నిర్వహిస్తూ 'క్వాలిటీ ఎడ్యుకేషన్ అనే థీమ్ ని తీసుకువచ్చారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి ఐక్యరాజ్య సమితి ఈ విధంగా నిర్ణయించింది. వీటన్నింటితో పాటు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఎదుటి వారికి అవగాహన కల్పిస్తూ సమాజంలో సరికొత్త మార్పు తీసుకువచ్చేలా తమ వంతు కృషి చేయాలి. ముఖ్యంగా పిల్లలు ఇళ్ళల్లో పనిచేయకుండా చదువు కొనసాగించేలా పిల్లలకు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి.

'మీదే ఈ సమస్త విశ్వం /మీరే ఈ లోకపు భాగ్య విధాతలు' అంటూ ఆకాశానికి ఎత్తేశారు చిన్నారుల్ని. 'మెరుపు మెరిస్తే వాన కురిస్తే /ఆకసమున హరివిల్లు విరిస్తే అవి తమకే అని/ ఆనం దించే పసికూనలు వారు /పంట చేలల్లో బొమ్మరిళ్ళల్లో/ తండ్రి సందిట,తల్లి కౌగిట/ఎక్కడ చూస్తే అక్కడ మీరే/ విశ్వరూపమున విహరిస్తుంటే/ఓ పరమాత్మలు,ఓ చిరుతల్లుల్లారా అని భవిష్యత్ పిల్లలను ఊహించారు. ఈ చిన్నారులను దేశం గర్వించే పౌరులుగా చూడాలంటే... పాఠశాలలకు పంపించేలా చూడాలి. తల్లిదండ్రులు కూడా తమ చిన్నారులను చదువుకోవాలని ప్రోత్సహించిన నాడే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యమై చిన్నారులంతా దేశం గర్వించదగ్గ గొప్ప పౌరులుగా రూపాంతరం చెందుతారు.

- పింగళి భాగ్యలక్ష్మి
9704725609

## పునరావృతం

సమానత్వపు సంధి దశలో
విషమ వికృత విఫణి పథమున
విపినమైనది విభవ మంతా
గొల్లుమన్నవి పల్లెలన్నీ

జనన మరణపు జాడలన్ని
వెట్టి పోయిన మట్టి మనుషుల
వెట్టిచాకిరి గుట్టు విప్పి
జట్టు కట్టిన ప్రజల యుద్ధం

'అహింస'రాగపు హంసలన్ని
కృరహింసపు పాలనైతే
బడుగు జీవులకండ దండగ
ఉగ్ర సింహపు కదన కాహళి

ఖాళీ చేతికి పనులు అంటే
ఆకలికి ఆహారమడిగితే !
ప్రకృతి మాదని పట్టుబడితే!
పెట్టుబడి దొరతనపుచేష్టలు
మట్టు బెట్టగ మాటువేసి,
మర ఫిరంగుల మంటలేసి,
గాలి మోటరు గంతులేసి,
రాజ్యనైచ్యము తేజరిల్లే
రక్తపాతము అలుగువారే!

రంగు మార్చిన రాజ్యహింస కు
చట్టబద్దత సంతసించే
పాశవికతే ప్రాణ ప్రదమై

పాసిజానికి అంజలిస్తే
ప్రశ్నలను పాతరలు వేస్తే
భద్రమా అధికార పీఠాల్!
భ్రమలు లే అధినేత కోతలు!

జ్వలిత లావా చలన గతులకు
అడ్డు వేసే దొడ్డ యెవ్వడు?జనుల మేలును
కోరనప్పుడు
జనాగ్రహమును కాంచ నప్పుడు
చావు లేనివి ఉద్యమాలు
చరితలో పునరావృతాలు

- జమ్మి

## బహుముఖ ప్రజ్ఞావంతుడు సినారె!

సూర్యచంద్రులకు కవిగా ఒకే ఆకృతి కలిపిస్తే
ఏ రూపం వస్తుందో అటువంటి
స్ఫురద్రూపుడు కవి సినారె!
అతడి కలమూ,గళమూ అత్యంతమధురాలు;
అతడి కలంలో పద్యమైనా,గేయమైనా,
స్వేచ్ఛాకవితైనా పరిమళహృదయపదాలతో
భావగతులను బట్టి వాగై,ఏరై,జలపాతమై,
సుందరమందాకినియై ప్రవహించింది;
పున్నమి నాళ్ళ ఉప్పొంగే కడలియై
కనుల విందులు చేసింది!


'ఆకాశవాణి'లో గగనవీణామృదులరాగమైన
మేఘంతో - నెమలి పాదాల కింకిణుల్
ఘల్లున మ్రోయ,
ప్రియురాలి వలపు మల్లియలు జల్లున పూయు
మంటూ లలితగీతాలెన్నో వ్రాసి
సున్నితహృదయాల తలుపుల తట్టినాడు!
'నాగార్జున సాగరం' వంటి
గేయకథాకవితాసామ్రాజ్యాల సృష్టించి
కవిచక్రవర్తి అయినాడు!

అడవి తమ్ముళ్లు పలికేటి నిజం-
ధమ్మిళ్ళాలకు అమ్ముడు పోని నీరజం-అనీ,
మనోభావ సంకల్ప మొకటే అయినా
తన యొక్క,'తమ్ముళ్ళ యొక్కా
'రస్తాలు వేరని చాటుతున్నాను' అని
నిజాయితీగా ఒప్పుకున్న అభ్యుదయకవి సినారె!
అతడి కలం-
చలనచిత్రసీమలో పాటగ పగలే వెన్నెలలను
పూయించింది;
శ్రీగౌరికీ,శ్రీలక్ష్మికీ మధ్య పోటీలు పెట్టించింది!
ప్రియురాలి గురించి సలిపే ప్రియభాషల
గొంతుకైన
ఉర్దూగజల్ ను అభ్యుదయభావనావాహికగ చేసి
తెలుగుగజళ్ళను రాసిన కవి సినారె!
అభ్యుదయవాదం నుండి మానవతావాదంవైపు
ప్రయాణించి
ఇంటిపేరు చైతన్యంగా,కవిత తన చిరునామాగా
చివరిశ్వాస వరకూ ప్రవర్ధిల్లిన కవి సినారె!

ఆతడి మధురగళోపన్యాసాలతో
విశ్వవిద్యాలయ తరగతిగదులూ,
సాహిత్యసభాప్రాంగణాలూ
నిత్యవసంతాలై కళకళలాడేవి!

కవిగా,గజల్ గాయకుడిగా,
బహుభాషాపండితుడిగా,
అనువాదకుడిగా,ఆచార్యుడిగా,
తెలుగుభాషాసంఘం ఛైర్మన్ గా
రాజ్యసభసభ్యుడిగా,
విశ్వవిద్యాలయాల ఉపకులపతిగా,
పరిపాలకుడిగా తన ముద్రగల సేవ లందించిన
బహుముఖప్రజ్ఞావంతుడు కవి సినారే;
ఆతడి కతడే సాటి, వేరెవరూ లేనే లేరే!!!

- రఘువర్మ
9290093933



# కొత్తగట్టు ఆలయ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**శంకరపట్నం, జూన్ 11 ( మనం న్యూస్):** కొండపై కొలువైన శ్రీ మత్స్య గిరీంద్రస్వామి ఆలయ అభివృద్ధికి పాటుపడతానని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు.బుధవారం శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని మత్స్య గిరీంద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ శ్రీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేశానని, ఇక ముందు కూడా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కొత్తగట్టు ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. ఎంతో ప్రాశస్త్యం కల కొత్తగట్టు ఆలయానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని, భక్తులకు సౌకర్యాలు కల్పించడంపై కొత్త పాలకవర్గం దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఇంతకు ముందు ఆయన గోపుర నిర్మాణాల పనులకు భూమి పూజ చేశారు.సమావేశానికి ముందు ఆలయ కార్యనిర్వాహణా ధికారి అధికారి కె.సుధాకర్, ధర్మకర్తల మండలి సభ్యుల చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ చైర్మన్ గా కొత్తగట్టు గ్రామానికి చెందిన కోరెం రాజిరెడ్డి, ధర్మకర్తలుగా తాడిచర్ల తిరుపతి, ఎడ్ల తిరుపతి, రామగిరి తిరుమల, కె.రత్నం, కె. లక్ష్మణరావు, ఎం.రవీందర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, దేవస్థానం మాజీ చైర్మన్ ఉప్పుగల మల్లారెడ్డి,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెపు అజయ్, కోరెం రాజిరెడ్డి, బండారు తిరుపతి, కవ్వ స్వప్న, చింతరెడ్డి పద్మ, మొలంగూరు సదానందం, ప్రశాంత్ తో వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...**

శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 79 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.29.49 లక్షలు మంజూరు కాగా, ఈ చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, దేవస్థానం మాజీ చైర్మన్ ఉప్పుగల మల్లారెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెపు అజయ్, కోరెం రాజిరెడ్డి, బండారు తిరుపతి, కవ్వ స్వప్న, చింతరెడ్డి పద్మ, మొలంగూరు సదానందం,ప్రశాంత్ తో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిరంతరం పోరాటం



**చేవెళ్ల, జూన్ 11(మనం న్యూస్):** ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని, సిపిఐ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి , సహాయ కార్యదర్శులు ఎండి .మక్బుల్, వడ్ల మంజులలు అన్నారు. చేవెళ్ల మండలంలోని అంబేద్కర్ భవనంలో సిపిఐ మండల మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మండల మహాసభలలో సిపిఐ చేవెళ్ల మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రెండవసారి మండల కార్యదర్శిగా ఎం . సత్తి రెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎండి .మక్బుల్, వడ్ల మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల పక్షాన పోరాడి పార్టీ నమ్మకాన్ని నెలబెడుతామన్నారు. పేద ప్రజలకు అండగా ఎర్రజెండా ఉంటుందని అదే మా ఎజెండా అని, పార్టీ నిర్మాణం కోసం ప్రజాసంఘాల నిర్మాణం కోసం మేమందరం కష్టపడి పనిచేసి పేద ప్రజలకు , కష్టజీవులకు, కర్షకులకు రైతులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడి పోరాడుతామని ప్రకటనలో తెలిపారు. తమ పదవులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు .

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



- సత్య సాయి సేవా సంస్థల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట్ రావు

**చేవెళ్ల, జూన్ 11(మనం న్యూస్):** మహిళల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని శ్రీ సత్య సాయి సేవ సంస్థల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. వెంకట్ రావు తెలిపారు. చేవెళ్ల మండలంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సత్య సాయి బాబా స్వామి వారి శతజయంతి వేడుకలో భాగంగా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం ఎం.ఎన్. జె ఆస్పత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో రంగారెడ్డి జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు పి. యాదగిరి రావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలకు వచ్చే రొమ్ము క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్, నోటి క్యాన్సర్లపై నిపుణులైన వైద్యులు చికిత్సలు చేస్తారని తెలిపారు. ప్రతీ మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సంస్థల రాష్ట్ర సేవాదళ్ కో- ఆర్డినేటర్, ట్రైబల్ కో- ఆర్డినేటర్, మెడికల్ కో- ఆర్డినేటర్, రాష్ట్ర మహిళా ఇన్చార్జి గీత పావని, సేవా సమితి కన్వీనర్ రామా గౌడ్, గోపాలచార్యులు, మాజీ కన్వీనర్లు మధుసూదన్, డి. ప్రభాకర్, పెంటారెడ్డి, భాస్కర్, మాధవరెడ్డి, శంకర్, సూర్య ప్రకాష్ రెడ్డి, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, విట్టలయ్య, నర్సింలు, బుజ్జి రాములు, డి.ఎస్.పి మాణిక్య రెడ్డి, చేగురు మాణిక్య రెడ్డి, సేవాదల్ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్ట కాలంలో పార్టీ జెండా మోసిన వారికే పదవులు

- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి



**రంగారెడ్డి, జూన్ 11 (మనం న్యూస్):** కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారికే పదవులు వస్తాయి అని స్పోరట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ , బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ల, రామకృష్ణ పురం , సరూర్ నగర్ డివిజన్ ల ముఖ్య నాయకుల సమావేశం స్పోరట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రటరీ ధారాసింగ్ ల ఆధ్వర్యంలో అశోక్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలిఅని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొత్తవారి చేరికలున్నా పాత వారికి, కష్టకాలంలో జెండా మోసిన వారికే తొలి ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. డివిజన్ అధ్యక్షులపై స్థానిక నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు.నిరంతరం ప్రజల మధ్య ఉండే వారికి గుర్తింపు, పదవులు ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సహా అధిష్టానం భావిస్తోందని కేవల్ఆర్ అన్నారు. ఢిల్లీ, గాంధీభవన్ లో కూర్చొని పదవులు ఇవ్వకుండా.. అగ్రనేత రాహుల్ గాంధీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సీనియర్ నాయకులను అబ్జర్వర్స్ నియమించారని అన్నారు.ఈ కార్యక్రమంలో చిగురింత పారిజాత నరసింహరెడ్డి, సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ యాదవ్,పున్న గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి,సామిడీ గోపాల్ రెడ్డి, పుట్టగల్ల జగన్, ధనరాజ్ గౌడ్, గట్ల రవీంద్ర,రమేష్ నేత, వెంకటేష్ గౌడ్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



- కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి

**రంగారెడ్డి, జూన్ 11 (మనం న్యూస్):** ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలి అని ఆర్కె పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు రాబోవు వర్షాకాలం లో ప్రజారోగ్యము పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంటి నుండి, వ్యాపార స్థలాల నుండి వెలువడే చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటో లో నే వేయాలని అన్నారు.వర్షాకాలంలో నాళాలు , మోరీలు చెత్తతో నిండిపోవడం వలన వర్షం నీరు కాలనీలలో నిలిచిపోయి దుర్వాసన ప్రాణాంతకమైన అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని అన్నారు . పరిసరాలలో నీరు నిలువ ఉంటే దోమలు విజృంభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ సర్కిల్ పారిశుధ్య విభాగం డి ఈ చందన చౌహాన్, సానిటరీ సూపర్వైజర్ బుచ్చయ్య ,ఎస్ ఎఫ్ ఏ లు, జవాన్లు , పారిశుధ్య సిబ్బంది , రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు , కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి



- చేవెళ్ల ఏసీపీ కిషన్

**చేవెళ్ల, జూన్11(మనం న్యూస్ ):** సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చని చేవెళ్ల ఎసిపి కిషన్ అన్నారు. బుధవారం చేవెళ్ల మాజీ జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి పద్మావతి కన్వెన్షన్ సహకారంతో చేవెళ్ల పట్టణ పరిసర ప్రాంతాలలో కెమెరాలను ఏర్పాటు చేయాలని రూ.16 లక్షల చెక్కును ఎసిపి కిషన్ కు ఆయన అందజేశారు. చేవెళ్ల గ్రామంలోని ప్రతి వీధిలో , ప్రతి కాలనీలో, మల్కాపూర్ గేట్ నుండి బీజాపూర్ రహదారి దామరగిద్ద స్టేజీ సమీపం వరకు, మల్లారెడ్డి గూడ స్టేజి నుండి షాబాద్ చౌరస్తా మీదుగా దేవుని ఎర్రవల్లి గేటు వరకు శంకర్పల్లి రోడ్డుపై కూడా ఏర్పాటు చేయాలని పోలీసులను ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎసిపి కిషన్ మాట్లాడుతూ...నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు . సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన మాజీ జెడ్పీటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డిని ఆయన అభినందించారు . ఈ కార్యక్రమంలో సిఐ భూపాల్ శ్రీధర్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటీసీలు రవీందర్ రెడ్డి, గుండాల రాములు, వెంకటేష్ పాల్గొన్నారు.

## పిల్లల మానసిక వికాసానికి అంగన్వాడీలో చేర్పించండి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, జూన్ 11(మనం ప్రతినిధి):** పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి, శారీరక ఎదుగుదలకు అంగన్వాడీలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుండి అంగన్వాడీ కేంద్రాలు పున: ప్రారంభమైన నేపథ్యంలో నగరంలోని కార్ఖానా గడ్డ అంగన్వాడి కేంద్రంలో ప్రారంభ వేడుకలుపండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగా అంగన్వాడిలో చేరిన పిల్లల తల్లిదండ్రులను కేంద్రాలకు ఆహ్వానించారు. చిన్నారుల సందడిలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 3 నుండి ఆరేండ్ల లోపు పిల్లందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కు ధీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. నూతన సిలబస్ తో సమగ్ర శిక్షణ పొందిన టీచర్లు బోధిస్తున్నారని అన్నారు. ప్రతి రోజూ పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు పిల్లల వయస్సుకు తగిన ఎత్తు, బరువుతో ఉండేలా చూస్తారని, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తారని తెలిపారు. ఈ నెల 17 వరకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కువ మంది చేరేలా చూడాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ పునః ప్రారంభం సందర్భంగా పిల్లలకు కోడిగుడ్డు బిర్యానీ సిద్ధం చేయగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా పిల్లలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సీడీపీఓ సబిత పాల్గొన్నారు.

## ఎన్సీసీ విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన



**కరీంనగర్, జూన్ 11 (మనం ప్రతినిధి):** ఎన్ సిసి శిక్షణ శిబిరంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత , ఆయుధాలు గురించి బుధవారం కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆరోగ్య శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రత వలన ఎన్నో లాభాలు జరుగుతాయని ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించగలుగుతారని డాక్టర్ కల్వల భాగ్యశ్రీ, అన్నారు. ఎం రజినీకాంత్, ఆర్ఐ , జి. విశ్వజా, ఆర్ఎస్ఐ, ఎస్. లక్ష్మీనారాయణ తో కలిసి రామడుగు మండలం వెదిర గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో ఎన్ సిసి కేడెట్ల శిక్షణ శిబిరం నిర్వహించారు. అవగాహన సదస్సుకు అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ఆరోగ్యవంతమైన వ్యక్తిగత వృత్తిపరమైన సంబంధాలను పెంపొందిస్తుందని అన్నారు. ఆహారం తయారు చేయడానికి వడ్డించటానికి ముందు విధిగా చేతులు కడుక్కోవాలని, గోర్లను క్రమబద్ధంగా ఉంచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలన్నారు. కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆయుధాలను వాటి వాడకం పట్ల అవగాహనను నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నాటికలు ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి అధికారులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరంతోనే తెలంగాణ.. కోటి ఎకరాల మాగాణి



**రంగారెడ్డి, జూన్ 11 (మనం న్యూస్):** కాలేశ్వరం తోనే తెలంగాణ కోటి ఎకరాల మాగాణి అయ్యింది అని మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని బి.ఆర్.కే భవన్ లో నిర్వహించిన 'కాళేశ్వరం కమీషన్' పేరుతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన విచారణను ధైర్యంగా ఎదుర్కొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి మద్దతుగా మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి తో కలిసి భారీగా అక్కడికి వెళ్ళి వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ మాజీ కార్పొరేటర్ అర్కల భూపాల్ రెడ్డి, సిద్ధాల లావణ్య బీరప్ప, శ్రీను నాయక్, దిండు భూపేష్ గౌడ్ , మహిళా అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్, నాయకులు జగాల్ రెడ్డి, పవన్,యాదగిరి,చారి, మాజీ కో ఆప్షన్ సభ్యులు యం.ఏ రజాక్, యువజన విభాగం నాయకులు రమణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంపై కావాలనే ఆరోపణలు



**కొడిమ్యాల, జూన్ 11 (మనం న్యూస్):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన హరీష్ రావు అనే వ్యక్తి జిల్లాలోని వెల్గటూర్ మండలంలో నాయబ్ తహసిల్దార్ విధులు నిర్వహిస్తున్నాడు.కొడిమ్యాల గ్రామానికి చెందిన రైతు, నాయబ్ తహసీల్దార్ హరీశ్ రావుకు, అతని కుటుంబానికి కొండాపూర్, కొడిమ్యాల, నాచుపల్లి, గ్రామాలలో దాదాపు 20ఎకరాలకు పైనే వ్యవసాయ భూమి ఉంది.మే నెల 26వ తారీఖున సుమారు ఏడు వందల వందల క్వింటాళ్ల వడ్లను ఫాక్స్ ఆధ్వర్యంలోని రామ కిష్టాపూర్ సెంటర్ లోకి వడ్లను తీసుకువచ్చాడు. అప్పటికే 663 మంది రైతుల నుండి 60 వేల క్వింటాళ్ల వడ్లను కొనుగోలు చేసి గత నెల 25వ తారీకు నాడు అధికారులు సెంటర్ ను క్లోజ్ చేసి తూకం నిలిపివేశారు. ఎప్పుడైనా ఇతను గత కొన్ని సంవత్సరాలుగా సెంటరు క్లోజ్ చేసే రెండు మూడు రోజుల ముందు లేదా సెంటర్ క్లోజ్ చేసిన తర్వాత ధాన్యాన్ని సెంటర్ లోకి తీసుకురావడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు పూర్తయిన తర్వాత ధాన్యం జోకమని బెదిరిస్తున్నాడు. ఆలస్యంగా వచ్చిన హరీష్ రావు, సెంటర్ సిబ్బందిని బెదిరించడం తోపాటు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఛైర్మెన్ రాజనర్సింహా రావు తెలిపారు. హరీష్ రావు పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## తహసీల్దార్ కార్యాలయంలో మంత్రుల తనిఖీ



**ములుగు, జూన్ 11(మనంప్రతినిధి):** ములుగు జిల్లా గోవిందరావు పేట తాహసిల్దార్ కార్యాలయంను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సందర్శించి, రికార్డు లను తనిఖీ చేశారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం రాఘవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలగడ్డ అనే చిన్న గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారురాలు పోలే బోయిన ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాల పథకంలో భాగంగా మాకు ఇల్లు మంజూరు చేసినందుకు మంత్రి సీతక్క, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా గ్రామంలోని పేదవారిని గుర్తించి మాకు 97 ఇండ్లను మంజూరు చేశారని, మా ఆత్మీయ మంత్రి సీతక్క చేతుల మీదుగానే భూమి పూజ చేయడం మా గ్రామ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని బేస్మెంట్ వరకు పూర్తి ఐనా ఇండ్ల యజమానులకు లక్ష రూపాయలు బిల్లు కూడా రావడం జరిగిందని అన్నారు. పక్కా గృహం ప్రతి ఒక్క పేదవాడికి ఒక కలగా ఉంటుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందించడం మాకెంతో సంతోషంగా ఉందన్నారు. మేము గ్రామాలలో ఉంటూ చిన్న చిన్న కూలి పనులకు వెళ్తూ జీవనం కొనసాగిస్తామని మా పూరి గుడిసెలు గాలి వాన బీభత్సానికి చింద్రంగా మారేవని ఎన్నో అవస్థలు పడ్డామని కానీ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఇందిరమ్మ పక్కా గృహం ద్వారా మా సమస్యలు తీరిపోయాయని ఆమె సంతోషం వ్యక్తం చేశార3ు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు, జిల్లా కలెక్టర్ టి.ఎస్.దివాకర్, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

- నిజామాబాద్ అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్


**నిజామాబాద్, జూన్ 11 ( మనం బ్యూరో) :** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఈ దిశగా ఇప్పటికే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో నిజామాబాద్ జోన్ పరిధిలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను అందిస్తున్నాయని అన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు వీలుగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు.




వివిధ శాఖల సహకారంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, నిర్వహించిన దాడులు, స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల గురించి ఆ విభాగం నిజామాబాద్ జోన్ డీఎస్పీ సోమనాథం అదనపు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇటీవలి కాలంలోనే సుమారు రూ.42.98 కోట్ల విలువ చేసే ఆల్ఫాజోలం నిల్వలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అలాజోలం విక్రేతలను పట్టుకుని పకడ్బందీ విచారణ జరపడం ద్వారా పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని పలు జిల్లాలలో వాటి మూలాలు ఉన్నట్లు కనుగొని అనేక కంపెనీలపై దాడులు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ఫాజోలం నిల్వలు పెద్ద ఎత్తున పట్టుబడ్డాయని అన్నారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పనితీరును అదనపు కలెక్టర్ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ప్రాణాంతకంగా పరిణమించే అల్ఫాజోలం, క్లోరల్హైడ్రేట్, డైజోఫామ్, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించే దిశగా అంకితభావంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, వీటి పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు.

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని అదనపు కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ఫాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని అదనపు కలెక్టర్ ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతారని అన్నారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరం



- ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

**కామారెడ్డి టౌన్, జూన్ 11 (మనం న్యూస్) :** ప్రపంచ రక్తదాతల దినోత్సవం జూన్ 14 ను పురస్కరించుకుని శనివారం రోజున ప్రభుత్వ వైద్యశాలలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలోని పేషంట్ల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ లు మాట్లాడుతూ., ప్రపంచ వ్యాప్తంగా 304.7 మిలియన్ యూనిట్ల రక్తం అవసరం ఉండగా 272.3 మిలియన్ యూనిట్ల రక్తం మాత్రమే అందుబాటులో ఉందని దీని వలన సకాలంలో రక్తం దొరకక చాలా మంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది అని అన్నారు. 2025 ప్రపంచ రక్తదాతల దినోత్సవం నినాదంగా రక్తదానం చేద్దాం ఆశను పంచుకుందాం, కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు సాగాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలు చేసింది అని అన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డిలో కొనసాగుతుంది అని అన్నారు. రక్తదానం చేసిన ప్రతి రక్త దాతకు ప్రశంస పత్రాలను,కీ చైన్ ను అందజేస్తామని తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్న రక్తదాతలు ఈ నెంబర్లను 9492874006, 8897349872 సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్షక్ బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ కె రషీద్,కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్ల అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# బైక్ దొంగతనాలు చేస్తున్న ఇద్దరు దొంగల అరెస్ట్

- ఆరు బైకులు స్వాధీనం

**నిజామాబాద్ క్రైమ్, జూన్ 11 (మనం న్యూస్) :** బైక్ దొంగతనాలు చేసి అమ్ముకొని జల్సా చేసుకుంటూ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపితే, జైలు నుంచి వచ్చిన తరువాత మళ్లీ దొంగతనాలు చేస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ., కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం సోమేశ్వర్ గ్రామానికి చెందిన పిట్ల మొగులయ్య ఈ ఏడాది మే 5న నిజామాబాద్ ఆర్టిసి బస్ స్టాండ్ వద్ద పార్కింగ్ ఏరియాలో తన బైక్ ను పార్క్ చేసి వచ్చే సరికి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని నగరంలోని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సోమవారం నిజామాబాద్ నగర ఒకటవ టౌన్ ఎస్ హెచ్ఐ రఘుపతి ఆధ్వర్యంలో పోలీసులు బోదన్ రోడ్డులో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు యువకులు బైక్ పై వెలుతుండగా పోలీసులు ఆపి పత్రాలు చూపించాలని కోరగా వారు పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని పట్టుకొని విచారించగా బోధన్ పట్టణంలోని అజాం గంజ్ కు చెందిన మాలోత్ రమేష్ అలియాస్




తులిసిరాం తో పాటు బోదన్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన కటం రవి అలియాస్ సద్దంలని గుర్తించారు. వారు బాసర నుంచి ఒక్కటి, తిర్మన్ పల్లి లో ఒకటి, నగరంలోని రైల్వే స్టేషన్ ప్రాంతం నుంచి ఒకటి, వికారాబాద్ జిల్లా తాండూర్ నుంచి ఒక్కటి, నగరంలోని గ్లామర్ హోటల్ నుంచి ఒకటి, విక్లీ మార్కెట్ నుంచి మొత్తం ఆరు బైకులు దొంగిలించారని పోలీసుల విచారణలో తేలింది. వారి వద్ద నుంచి ఆరు బైక్ లను రికవరీ చేసినట్లు ఏసీపీ తెలిపారు. గతంలో మాలోత్ రమేష్ ఒక బైక్ ను దొంగతనం చేయగా కటకం రవి బోదన్, నిజామాబాద్ ఏరియాలలో రెండు బైక్ లు చోరీ చేయగా అరెస్టు చేసి జైలు జీవితం గడిపిన మారకుండా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇద్దరి పై అర్గనైజడ్ క్రైం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. ఈ విలేఖరుల సమావేశం లో సిసిఎస్ ఎసిపి నాగేంధ్ర చారీ తదితరులు ఉన్నారు.

# భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలుపుతున్న వ్యక్తి మోదీ

- ఏళ్ల తరబడి నిరక్షణ కి చరమ గీతం పాడి 370 ఆర్టికల్ రద్దు
- మోది హయంలో దేశం అన్నిరంగాలలో అభివృద్ధి చెందింది
- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**నిజామాబాద్, జూన్ 11 (మనం బ్యూరో) :** కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానిగా ప్రమాణం చేసి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కామారెడ్డి బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం బీజేపీ జిల్లా కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ



సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ., అస్తవ్యస్తంగా ఉన్న భారతదేశాన్ని సస్యశ్యామల దేశంగా తీర్చి దిద్దుతున్న వ్యక్తి మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. 11 సంవత్సరాలుగా దేశాన్ని అన్ని రంగాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలు కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందుకుంటున్నాయని అన్నారు. దేశ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భావిస్తున్నారని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేయడమే కాకుండా రామజన్మ భూమిని నిర్మించాడని పేర్కొన్నారు. దేశంలోని అన్ని గ్రామాలకు 90% నిధులను మంజూరు చేసి రోడ్లను వేయడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ కాంగ్రెస్ ప్రభుత్వం కి చరమగీతం పాడి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్న 22 వేల మంది భారతీయులను మోడీ భారతదేశానికి తీసుకువచ్చారన్నారు. ప్రతి రంగానికి నిధులను మంజూరు చేస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాడని పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తి దేశానికి దొరకడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.

# అక్రమ సంబంధమే పంచాయతీ కార్యదర్శి హత్యకు కారణం

- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి క్రైమ్, జూన్ 11 (మనం న్యూస్) :** అక్రమ సంబంధమే పంచాయతీ కార్యదర్శి హత్యకు కారణమని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చిన్నకొడప్‌గల్ గ్రామానికి చెందిన లింగంపేట మల్కయ్యకు వివాహమైంది. మల్కయ్య బతుకు దెరువు కోసం నాలుగునెలలు హైదరాబాద్‌కు వెళ్లి ఇటీవలే తిరిగి వచ్చాడు. అయితే తన భార్యతో పంచాయతీ కార్యదర్శి దారావత్ కృష్ణకు వివాహేతర సంబంధం ఉందనే విషయాన్ని తెలుసుకున్న మల్కయ్య




నిత్యం భార్యతో గొడవపడేవాడు. అనంతరం కృష్ణను ఎలాగైనా హత్య చేయాలనే ఉద్దేశంతో తన భార్యతో ఈనెల 5న కృష్ణకు ఫోన్ చేయించి ఇంటికి రప్పించారు. అక్కడ మరో ఇద్దరు ఎర్రన్నోళ్ల బాలరాజు, లింగంపేట మల్యయ్యతో కలిసి కృష్ణను గొడ్డలి, కత్తి, ఇనుపరాడ్డుతో కొట్టి హతమార్చారు. అనంతరం కృష్ణ మృతదేహాన్ని రెడ్డి చెరువులో పడేశారు. ఈ సందర్భంగా నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్పీ తెలిపారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన వస్తువులు, రెండు బైక్‌లు, నాలుగు ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. కేసును త్వరగా ఛేదించిన బాన్సువాడ డీఎస్పీ విఠల్‌రెడ్డి, బాన్సువాడ రూరల్ సీఐ రాజేశ్, ఎస్సై రాజు, సిబ్బంది ఎస్పీ అభినందించారు.

# నమ్మకాన్ని వమ్ము చేయను.. బాధ్యతగా పని చేస్తా


- టీపీసీసీ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి

**కామారెడ్డి, జూన్ 11 (మనం ప్రతినిధి) :** తనపై నమ్మకంతో టీపీసీసీ కార్యదర్శిగా అవకాశం కల్పించారని, నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతగా పని చేస్తానని టీపీసీసీ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను 45 ఏళ్లుగా పార్టీలో కొనసాగుతున్నానన్నారు. పార్టీలో అందరిని కలుపుకుని ముందుకు సాగుతానన్నారు. తనకు పదవి లభించడంలో కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# హత్య కేసు.. నేరాన్ని అంగీకరించిన సోనమ్..!

- 8 రోజుల పోలీస్ కస్టడీ




**షిల్లాంగ్, జూన్ 11 :** సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసులో నిందితురాలు సోనమ్ రఘువంశీ తన నేరాన్ని అంగీకరించినట్లు తెలుస్తోంది. తన భర్త రాజా రఘువంశీ హత్యలో తన ప్రమేయం ఉందని ఆమె పోలీసుల విచారణలో చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు సిట్ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో సోనమ్‌తో పాటు ఇతర నిందితులను బుధవారం షిల్లాంగ్ తీసుకొచ్చారు. అక్కడ సిట్ బృందం వీరిని కేసు గురించి ప్రశ్నించింది. ఆ సమయంలో సోనమ్ తన నేరాన్ని అంగీకరించినట్లు తెలుస్తోంది. దీంతో ఆమె వాంగ్మూలాన్ని మేజిస్ట్రేట్ ఎదుట రికార్డ్ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. దాన్ని వీడియోటేప్ చేయాలని పోలీసులు భావిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తునకు ఆమె వాంగ్మూలం కీలకంగా మారనుంది. ఈ రోజే నిందితులను కోర్టులో హాజరుపర్చనున్నారు.మరోవైపు ఈ హత్య కేసుపై సోనమ్ సోదరుడు గోవింద్ మీడియాతో మాట్లాడారు. ''ఇప్పటివరకు ఉన్న ఆధారాలు చూస్తుంటే.. ఆమెనే ఈ హత్యకు పాల్పడినట్లు అర్థమవుతోంది. ఈ కేసులో ఉన్న నిందితులందరూ రాజ్ కుశ్వాహాకు తెలిసినవాళ్లే. ఈ వార్త తెలిసిన తర్వాత మేం సోనమ్‌తో సంబంధాలు తెంచుకున్నాం. రాజా రఘువంశీ కుటుంబానికి కూడా క్షమాపణలు తెలియజేస్తున్నాం. ఈ కేసులో సోనమ్ గనుక దోషిగా తేలితే ఆమెను ఉరితీయాలి'' అని గోవింద్ అన్నారు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. ఆ తర్వాత కన్పించకుండా పోయారు. అదృశ్యమైన 11 రోజుల తర్వాత రఘువంశీ మృతదేహాన్ని సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో పోలీసులు గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా.. ఉన్నట్టుండి ఆమె గాజీపుర్‌లో ప్రత్యక్షమైంది. ప్రియుడితో కలిసి ఆమే భర్తను హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. భర్త హత్య కేసులో నిందితురాలు సోనమ్ రఘువంశీకి న్యాయస్థానం 8 రోజుల పోలీస్ కస్టడీ విధించింది.

## జాతీయం- అంతర్జాతీయం

# ఓటర్ల జాబితాపై కాంగ్రెస్ ఆరోపణలు

- సీఈసీ కీలక వ్యాఖ్యలు



**ఢిల్లీ, జూన్ 11 :** ఓటర్ల జాబితాపై కాంగ్రెస్ విమర్శల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్‌లో ఎన్నికల జాబితా రూపకల్పన అనేది ప్రపంచంలోనే అత్యంత పకడ్బందీ, పారదర్శకమైన ప్రక్రియల్లో ఒకటని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి ఏడాదీ ఓటర్ల జాబితాను సవరించే కసరత్తు జరుగుతుందని..అందులో భాగంగా ఎన్నికలకు ముందు ఆయా రాష్ట్రాల్లోని జాతీయ, రాష్ట్ర పార్టీలకు జాబితాలను అందజేస్తామని అన్నారు. 1960 నుంచి ఎన్నికల సమయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఈ జాబితాలను పంచుకుంటున్నామని.. దానిపై వారి వాదనలు, అభ్యంతరాలు, అప్పీళ్లకు కూడా అవకాశం కల్పిస్తున్నామని సీఈసీ తెలిపారు. తమ యంత్రాంగం ఎన్నో ఏళ్లుగా దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికలను సమర్థవంతంగా, విశ్వసనీయంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఎన్నికల ప్రక్రియను రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, పోలీసులు, నిపుణులు, మీడియా నిరంతర, నిశితంగా పర్యవేక్షిస్తూనే ఉంటారని వివరించారు. తాము ఇన్ని చర్యలు తీసుకుంటున్నాము కాబట్టే ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన పలు ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఘన విజయం సాధించాల్సినచోట్ల, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్‌తో గెలుపొందిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. అప్పుడప్పుడూ మన ఎన్నికల్లో నిజాయతీ లోపిస్తోందని.. జాతీయ సంస్థల్ని గుప్పిట్లో పెట్టుకుని అవకతవకలు చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు సాయంత్రం 5 గంటలకు పోలింగ్ శాతం 58.22శాతం ఉంటే మర్నాడు 66.05 శాతానికి ఎగబాకడాన్ని ఆయన ప్రశ్నించారు.

# పాక్ రక్షణ బడ్జెట్ భారీగా పెంపు..!

- ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్:

**ఇస్లామాబాద్, జూన్ 11 :** పాకిస్థాన్ రక్షణ బడ్జెట్‌ను భారీగా పెంచింది. చైనా నుంచి అత్యాధునిక ఆయుధాల కొనుగోళ్లకు దీనిని వెచ్చించే అవకాశం ఉంది. పాకిస్థాన్ ఆర్థికాభివృద్ధిని పణంగా పెట్టి.. ఆయుధాల కొనుగోళ్లపై దృష్టిపెట్టింది. తాజాగా ప్రవేశపెట్టిన ఆ దేశ రక్షణ బడ్జెట్‌ను 20 శాతం పెంచింది. ఆపరేషన్ సిందూర్‌లో తీవ్రంగా దెబ్బతిన్న కొన్ని వారాల్లోనే ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాక్ ప్రభుత్వం ఆ దేశ ఫీల్ మార్షల్ అసిమ్ మునీర్ డిమాండ్లను సంతృప్తిపర్చేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది.



ఈ బడ్జెట్లో రక్షణశాఖకు 9 బిలియన్ డాలర్లను కేటాయించింది. ఇది గతేడాదితో పోలిస్తే 20శాతం అధికం. అదే సమయంలో ప్రభుత్వ ఖర్చులో మాత్రం 7శాతం కోత వేసింది. ఇక పాక్ పర్యావరణ బడ్జెట్లో కూడా కోత విధించింది. పర్యావరణ విపత్తులు ఎదుర్కొనే దేశాల్లో పాకిస్థాన్ ఎనిమిదో స్థానంలో ఉంది. ఇక్కడ ప్రకృతి విపత్తులు జీడీపీలో 18-20 శాతం వరకు నష్టపర్చే ప్రమాదం ఉందని ప్రపంచ బ్యాంకు హెచ్చరించింది. కానీ, పాక్ మాత్రం ఆయుధ కొనుగోళ్లకే మొగ్గు చూపింది.

భారత్ గతనెల 7-10వ తేదీన చేపట్టిన దాడుల వల్ల పాక్ సైన్యం వ్యయాలు కూడా గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా ఆ దేశ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల్లో లోపాలను సరిదిద్దుకోవడం వంటి అవసరాలున్నాయి. ఇస్లామాబాద్ వినియోగించిన హెచ్‌క్యూ-9 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, బైరక్తర్ టీబీ2 డ్రోన్లు ఆశించిన స్థాయిలో ఫలితాలను ఇవ్వలేదు. దీంతో రావల్పిండి సమీపంలోని నూర్ఖాన్ సహా పలు వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. దీంతో వ్యూహాత్మక మార్పులను ఆ దేశ సైన్యం మొదలుపెట్టింది. ఈ బడ్జెట్లో పెంచిన నిధులతో ఆపరేషన్ సిందూర్‌లో దెబ్బతిన్న టెర్రర్ క్యాంప్‌లను మళ్లీ పునరుద్ధరించే ప్రమాదం ఉంది. ఈ ఏడాది ఆగస్టులో కొనుగోలు చేయనున్న జే-35 స్టెల్త్ జెట్లకు ఈ మొత్తాన్ని వెచ్చించనుంది. ఈ విమానాలను చైనా 50శాతం డిస్కౌంట్‌పై పాకిస్థాన్‌కు విక్రయిస్తోంది. దీంతోపాటు 400 కిలోమీటర్ల రేంజి ఉన్న పీఎల్-17 క్షిపణులను కొనుగోలు చేయవచ్చు. టైప్039బీ జలాంతర్గామి, జిన్నా శ్రేణి ఫ్రిగేట్ వంటివి కూడా పాక్ జాబితాలో ఉన్నాయి.

# అమెరికాలో ఆగని నిరసనలు

**లాస్ ఏంజెలెస్/శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 11 :** అక్రమ వలసదారుల అరెస్టులకు నిరసనగా అమెరికాలోని లాస్ ఏంజెలెస్లో మొదలైన నిరసనలు చినికి చినికి గాలివానగా మారుతున్నాయి. అవి మరిన్ని ప్రాంతాలకు విస్తరించడంతోపాటు కేంద్ర, రాష్ట్రాల మధ్య ఘర్షణకు దారితీస్తున్నాయి. అక్రమ వలసదారులను అరెస్టు చేసేందుకు ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ (ఐసీఈ) అధికారులు లాస్ ఏంజెలెస్ డౌన్‌టన్‌లో సోదాలు ప్రారంభించడంతో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. కాలిఫోర్నియాలోని శాన్ఫ్రాన్సిస్కో, శాంతా అనా, టెక్సాస్లోని డాలస్, ఆస్టిన్లకు విస్తరించాయి. లాస్ ఏంజెలెస్‌లో నిరసనల తీవ్రత కొంత తగ్గింది. సిటీ హాల్‌వద్ద వేల మంది శాంతియుతంగా ప్రదర్శన నిర్వహించారు. డిటెన్షన్ కేంద్రం ఉన్న ఫెడరల్ కాంప్లెక్స్ వద్ద వందల మంది నిరసన తెలిపారు. ఆందోళనకారులు మానవహారంగా ఏర్పడ్డారు. పలు మతాలకు చెందిన గురువులు ఆందోళనల్లో పాల్గొన్నారు. మిగిలిన ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజలు దైనందిన కార్యకలాపాల్లో పడిపోయారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని సివిక్ సెంటర్ వద్ద సోమవారం రాత్రి వేల మంది ప్రదర్శన నిర్వహించారు. లాస్ ఏంజెలెస్లోని లిటిల్ టోక్యోలో నిరసనలు జరిగాయి. వారిని చుట్టుముట్టిన పోలీసులు కొంత మందిని అదుపులోకి తీసుకున్నారు. ఐసీఈ సోదాలు జరిపిన దుస్తుల గోదాము ప్రాంతంలో ఆందోళనలు జరిగాయి. నిర్బంధించిన వారిని విడుదల చేయాలని వారు డిమాండు చేశారు.

# పేదోడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వం





తల తాకట్టు పెట్టైనా అప్పులు తీర్చుకుంటూనే సంక్షేమ ఫలాల అమలు
జిల్లాకు మరో వెయ్యి ఇండ్ల మంజూరు
రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
త్వరితగతిన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి
రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు, జూన్ 11, మనం ప్రతినిధిః** ఇందిరమ్మ రాజ్యమంటే రాష్ట్రంలోని ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యం అని, గత పాలకులు చేసిన అప్పులను తీర్చుకుంటునే తల తాకట్టు పెట్టయినా అప్పులను తీర్చుతూ సంక్షేమ ఫలాలను అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు పౌష్టిక హారం అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తున్నదని, అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా పర్యాటన లో భాగంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలికాప్టర్ ద్వారా చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ లకు భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇంచర్ల గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణ పనులను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ డాక్టర్ శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంచర్ల ఎం. ఆర్. ఫంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని, గతంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసిందని అన్నారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో నిర్మించి ఇస్తామని పేదలకు సాకులు చెప్పి 10 సంవత్సరాల కాలంలో కేవలం 93 వేల ఇండ్లకు టెండర్లను పిలిచి 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసిందని, గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందమైన బొమ్మలు చూపుతూ రెండుసార్లు ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చారని తెలిపారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే నాలుగున్నర లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని, ములుగు నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏ కు మరో 1500 ఇండ్లు మంజూరయ్యాయని, తాను మరో వెయ్యి ఇండ్లను మంజూరు చేస్తున్నానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో విడతల వారీగా ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, మొదటి దశలో ఇండ్లు మంజూరు కాని వారు నిరాశ చెంద వద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు వెంటనే ఉచితంగా ఇసుక కోసం కూపన్లను అందజేయాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అటవీ శాఖ అధికారులు సైతం ఇండ్ల నిర్మాణ పనులను అడ్డుకోవద్దని అన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని పనుల పురోగతిని బట్టి ప్రతి సోమవారం చెక్కులను అందించడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజులలో జరగనున్న ఎన్నికలలో ప్రజలు తమకు అండగా ఉండాలని కోరారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి పేదలకు డబల్ బెడ్ రూమ్ లు అందిస్తామని మోసం చేశారని, నేడు ఇందిరమ్మ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడంతో దానిని ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు దృష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికి నీడని అందించడంతోపాటు కడుపునిండా తిండి తినడానికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం, ఇచ్చిన హామీలన్నిటిని తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని వివరించారు. జిల్లాను పూర్తిస్థాయిలో పర్యాటక ప్రాంతంగా మార్చడానికి నిధులు కేటాయించడం జరిగిందని, 70 కోట్ల రూపాయలతో రామప్పలో పనులు చేపట్టడమే కాకుండా 30 కోట్ల రూపాయలతో ఐలాండ్ అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పొంది పలు రకాల వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఇక్కడి ప్రాంతంలోని మహిళలకు ఇతర ప్రాంతాలలో ఎంతో ప్రాచుర్యం పొందిన బొంగు చికెన్ పై శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, పేదల గూర్చి ఆలోచించే ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు.భద్రాచలం శాసనసభ సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మంత్రి అనసూయ సీతక్క ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం ములుగు జిల్లాలోనే మా నియోజకవర్గంలోని రెండు మండలాలు కూడా జిల్లాతో పాటు అభివృద్ధి చెందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇంతవరకు ఏ మంత్రి వెళ్ళని తెలంగాణ రాష్ట్రానికి మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలోని టేకులగూడెం అనే చిన్న ప్రాంతంలో కూడా స్వయంగా మంత్రుల ద్వారా ఇందిరమ్మ గృహాల శంకుస్థాపన జరగడం ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు. గృహాలు అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వమని ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ఇక్కడి ప్రజలకు భూములకు పట్టాలు లేకపోవడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అదే విధంగా కనీస అవసరాలు కూడు గుడ్డ నీరు అందించాలని దీనిలో భాగంగానే ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టామని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారని , త్రాగునీటికి కోసం కష్టపడి ఏజెన్సీ ప్రజలను దృష్టిలో ఉంచుకొని కేవలం నూట నలభై గృహాలు ఉన్న చిన్న గ్రామానికి కూడా ప్రత్యేక వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ఆ గ్రామానికి నీరు అందించిన ఈ ఘనత రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందన్నారు. తాను కూడా ఇందిరమ్మ గృహంలోనే విద్యను అభ్యసించానని , అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రతి పేదవారకి ఇందిరమ్మ గృహాలు అందుతున్నాయని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గలో 4500 గృహాలు మంజూరు అయ్యాయని ప్రతి పేదవాడికి పక్కా గృహం ఉండాలని ఉద్దేశంతో మరో అదనంగా 1000 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని రాబోయే కాలంలో ప్రజలు మళ్ళీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ మంజూరు, ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ మంజూరు చేయడం, వీటితో పాటుగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా ములుగు జిల్లాకు అత్యధికంగా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ములుగు జిల్లాకు దాదాపు 4,900 వరకు ఇందిరమ్మ గృహాలు మంజూరు అయ్యాయని , జిల్లాలోని ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరు ఇవ్వడం జరిగిందని, ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రజల ముందు ఉంచామని కలెక్టర్ వివరించారు. 720 ఇందిరమ్మ గృహాలను పైలెట్ గ్రామాలలో నిర్మాణం మొదలు పెట్టామని, వాటిలో 613 గృహాలకు గ్రౌండింగ్ కూడా పూర్తయిందని, 400 గృహాలు బేస్మెంట్ స్టేజ్ పూర్తయిందని , వాటిలో 300 గృహాలకు బేస్మెంట్ బిల్ లక్ష రూపాయలు కూడా అందించడం జరిగిందని పేర్కొన్నారు. చాలామంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల విషయంలో అనేక సందేహాలు ఉన్నాయని వాటి నివృత్తి కోసం గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యంగా బిల్లుల విషయంలో ఆందోళన కూడా ఉండేదని మొదటి విడతలో బేస్మెంట్ లక్ష రూపాయల బిల్ మంజూరు అవడంతో లబ్ధిదారులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ గృహాల విషయంలో జిల్లా యంత్రాంగం అత్యంత ప్రతిష్టాత్మకంగా పనిచేయడం జరుగుతుందని ప్రభుత్వం రూపొందించ్డిన విధివిధానాలను పాటిస్తూ లబ్ధిదారుల విషయంలో అర్హతల మేరకే ఎంపిక చేశామని చెప్పారు. లబ్ధిదారులకు కేవలం మూడు లేదా నాలుగు నెలల లోపే గృహ నిర్మాణం పూర్తవుతుందని, ఐదు లక్షల రూపాయల లోపు గృహ నిర్మాణం ఏ విధంగా చేయాలి అనే అంశాలపై కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ నిర్ణయాలతో అభివృద్ధి పథంలో భారత్

- రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి
- 81కోట్ల మందికి ఉచితంగా సన్న బియ్యం
- ఆపరేషన్ సిందూర్‌తో శక్తివంత దేశంగా అవతరణ
- పాకిస్తాన్‌లోకి చొరబడి దాడి చేసిన ఆర్మీ
- బీజేపీని విమర్శించే అర్హత కాంగ్రెసుకు లేదు
- సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు..



**పెద్దపల్లి జూన్ 11 (మనం ప్రతినిధి)ః** ప్రధాని నరేంద్రమోదీ బటన్ నొక్కితే రైతుల ఖాతాల్లో నగదు పడతాయని, తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బటన్ నొక్కితే రైతుల ఖాతాలు ఖాళీ అవుతాయని సిర్పూర్ కాగజ్ నగర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఎద్దేవా చేశారు. నరేంద్రమోదీ 11యేళ్ళ పాలన పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా 70రోజుల పాటు వికసిత్ భారత్ పేరున కార్యక్రమాలను చెపట్టింది. దీనిలో భాగంగా పెద్దపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే ఆముదాజుల శ్రీదేవితో కలిసి హరీష్ బాబు మాట్లాడుతూ, మోదీ 11యేళ్ళ పాలననలో చేసిన అభివృద్ధి పనులను ప్రజల్కు వివరించేలా సంకల్ప సహకారం కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. మోదీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలతో భారత్ 3వ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. ఆపరేషన్ సింధూరుతో శక్తివంతమైన దేశంగా భారత్ నిలిచిందని, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఫైటర్ జెట్లను తయారు చేసుకునే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు.

**81కోట్ల మందికి సన్నబియ్యం..**

దేశంలోని 81కోట్ల మందికి ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తూ వారి ఆకలిని తీరుస్తున్న ఘణత మోదీ ప్రభుత్వానికి దక్కుతుందన్ని హరీష్ బాబు 55కోట్లమంది జంధన్ ఖాతాల్లోకి సంక్షేమ పథకాలను నేరుగా జమచేశారని గుర్తు చేశారు. అభివృద్ధి పనులను ఈ టెండర్ల ద్వారా నిర్వహిస్తూ అవినీతిరహిత సమాజ నిర్మాణానికి పాటు పడుతోందని స్పష్టం చేశారు. రైతుల ఆదాయాన్ని 54రెట్లు పెంచడం జరిగిందన్నారు. ఎవరూ ఊహించని విధంగా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించిఅమన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ముగ్గురు ఎంపి, ఎమ్మెల్యేల్లో ఒక మహిళను చూడబోతున్నామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ యూనివర్సిటీ, పసుపుబోర్డు ఏర్పాటు, ప్రధానమంత్రి ఆవాసయోజన పథకం, రైల్వే, రోడ్ల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించడం మోదీ పాలనకు రెఫరెండమన్నారు.

**అబద్ధాలు ప్రచారం చేస్తున్నకాంగ్రెస్**

ఆచరణ సాధ్యం కాని ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వాచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేసిందని హరీష్ బాబు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనపై పట్టు కోల్పోయారని, ఆరు నెలలుగా 50సార్లు డిల్లీకి వెళ్ళినా రాహుల్ గాంధీ అపాయింటుమెంటు ఇవ్వడంలేదని సెటైర్ వేశారు. బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత కాంగ్రెసుకు లేదని, తెలంగాణాలో డబల్ ఇంజన్ సర్కారు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు కందుల సంధ్యా రాణి, పల్లె సదానందం, జంగ చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి కుమార్, బెజ్జంకి దిలీప్ కుమార్, భూషణవేణి శ్రీనివాస్, కంకణాల జ్యోతిబసు, రేవెళ్ళి సందీప్, చాతరాజు రమేష్, కడారి అశోక్ రావు, సౌదారి మహేందర్, రాజ్ కుమార్, గుడ్ల వెంకటేష్, నిర్మలదేవి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సదస్సులపై రైతులు అవగాహన పెంచుకోవాలి

- విద్యా సంస్థలు, అంగన్వాడి కేంద్రాల పునర్ ప్రారంభానికి సిద్ధంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, జూన్ 11(మనం ప్రతినిధి):** గూడూరు మండలంలోని మట్టేవాడ ఆశ్రమ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రం, రెవెన్యూ సదస్సును, మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ అంగన్వాడి కేంద్రం, ప్రైమరీ స్కూల్ లను జిల్లా అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025, రెవెన్యూ గ్రామసభల పై రైతులు ప్రత్యేకంగా అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులను పక్కాగా వినియోగించుకోవాలన్నారు, వేసవి సెలవుల అనంతరం విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలు, పునర్ ప్రారంభం కానున్న నేపథ్యంలో గత వారం రోజులుగా (మిషన్ మూడ్) యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక అధికారులు విద్యాసంస్థలు,అంగన్వాడి కేంద్రాల సానిటేషన్, పరిశుభ్రత విద్యుత్, ఫ్యాన్స్, టేబుల్స్, టాయిలెట్స్ క్లాస్ రూమ్స్, బ్లాక్ బోర్డ్, యూనిఫార్మ్స్,తదితర అన్ని సౌకర్యాలను సిద్ధం చేస్తూ ఒక పండుగ వాతావరణం లో పాఠశాలలను ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు ఇప్పటికే ప్రభుత్వం సూచించిన ప్రకారము బడిబాట కార్యక్రమం వాడవాడల, గ్రామ గ్రామాన, నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యాబోధనలు , అందిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు పిల్లలకు అవగాహన కల్పిస్తున్నారు, ప్రభుత్వ పాఠశాలలు విద్యాసంస్థలలో అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన బలవర్ధకమైన ఆహారాన్ని మధ్యాహ్నం భోజనం గా అల్పాహారంగా న్యూట్రిషన్ ఫుడ్ గా అందించడం ద్వారా ప్రభుత్వ సంస్థలలో హాజరు శాతం పెంచేందుకు ప్రత్యేక అధికారులు హెచ్ఎంలు కాంప్లెక్స్ ఇన్చార్జులు ప్రతి ఒక్కరు ఒక ఉద్యమం రూపంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ఉన్నారు అని చెప్పారు, ఇప్పటికే ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో విద్యాసంస్థలు అంగన్వాడీ కేంద్రాలు ఆరోగ్య కేంద్రాలు తనిఖీలు నిర్వహించి ఎలాంటి జాప్యం లేకుండా ఏర్పాటులను చేస్తున్నారు, అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారం అందిస్తూ పిల్లల యొక్క లెర్నింగ్ లెవెల్స్ శారీరక ఎదుగుదల మానసిక ఎదుగుదల తదితర (5) అంశాలపై దృష్టి పెట్టాలని అంగన్వాడి టీచర్స్ కు ఆదేశాలు జారీ చేశారు, క్లాస్ రూమ్లు అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యను అందించాలన్నారు, కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, సిడిపిఓలు నిలోఫర్, శిరీష, సంబంధిత విద్యాసంస్థలు అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ఉన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ బుక్స్ దందా

- శ్రీ చైతన్య స్కూల్ నిర్వాహకం
- ఏబీవీపీ ఆధ్వర్యంలో పట్టివేత



**రాజన్న సిరిసిల్ల, జున్ 11(మనం ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో శ్రీ చైతన్య కార్పొరేట్ స్కూల్ పై ఏబీవీపీ ఆధ్వర్యంలో అక్రమంగా బుక్స్ అమ్ముతున్నారు అన్న సమాచారం మేరకు ఏబీవీపీ కార్యకర్తలు స్కూల్ కి వెళ్లి పరిశీలన చేయగా లక్షల కి పై బుక్కులు దొరికాయి అని వెంటనే ఎంఈఓ కి సమాచారం ఇవ్వడం జరిగిందని ఈ విషయం ఎంఈఓ చెప్పినప్పటికి పట్టించుకోలేదని అందువల్ల వెంటనే అక్కడ ఉన్న బుక్స్ ని బయటకు తీసుకొచ్చి నిరసన తెలియజేస్తుండగానే అక్రమంగా అరెస్టు అరెస్టు చేసారని అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా డిస్టిక్ కన్వీనర్ రాజురావు మాట్లాడుతూ ఈ డీఈవో ఎంఈఓ కార్పొరేట్ స్కూల్ సంస్థల దగ్గర లంచాలు తీసుకొని కుమ్మక్కె విద్యార్థులని తల్లిదండ్రులను ఇబ్బంది చేస్తున్నారు అని విమర్శించారు కార్పొరేట్ స్కూల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో లో పెళ్లి రాజు రావు డిస్టిక్ కన్వీనర్సిరిసిల్ల టౌన్ జాయింట్ సెక్రెటరీ రుద్రవీణ ధనుష్ కార్యకర్త పూజా కార్తీక్ పులి రంజిత్. వినయ్ ఇట్టి కార్యక్రమంలో తది పరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి, వసతి గృహాలలో కలెక్టర్ సందర్శన

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, జూన్ 11 మనం న్యూస్ః** జిల్లాలోని గూడూరు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలను, మండలంలోని ప్రభుత్వ వసతి గృహాలను, పాఠశాల భవనాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం సందర్శించి పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రభుత్వ ఉపాధ్యాయులు, వసతి గృహాల్లో ఉన్న సమస్యలను, వసతి గృహాలవార్డెన్లు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్కు సమస్యలను సావివరంగా వివరించి ఉన్న సమస్యలను తీర్చాలని కలెక్టర్ కు విన్నవించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. రవికుమార్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోడల్ మార్కెట్ పనులు వేగవంతం చేయాలి



- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ,జూన్11(మనం ప్రతినిధి)ః** జనగామ జిల్లా కేంద్రం లోని దయానిలయం వద్ద నిర్మాణమవుతున్న ఇంటిగ్రెటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులను వేగవంతం గా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ వాసుల సౌలభ్యం కోసం నిర్మాణం చేపట్టిన మాడల్ మార్కెట్ పనులను నెలరోజుల్లో పూర్తి చేయలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డి. ఈ, ఏ. ఈ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నర్సంపేట,జూన్ 11 మనం న్యూస్ః** వరంగల్ జిల్లాలోని నర్సంపేట పట్టణంలో రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వరంగల్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ గెలల సేకరణ కేంద్రాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆర్డీవో ఉమారాణి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవిచంద్ర రెడ్డి నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి రామ్ చరణ్ ఇండస్ట్రీస్ యాజమాన్యం అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**భీమదేవరపల్లి, జూన్ 11 (మనం న్యూస్)ః** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కనక లక్ష్మీ అనే మహిళతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి మెటీరియల్ ని ఎక్కడినుండి తీసుకువస్తున్నారు, ఎంత ఖర్చయిందని, మహిళా సంఘంలో ఉన్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘంలో తీసుకున్న డబ్బులతో ఇంటి నిర్మాణ సామగ్రిని తెచ్చుకున్నట్లు లబ్ధిదారు కలెక్టర్ కి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా చేసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణానికి దశలవారీగా బిల్లులు వస్తాయి కాబట్టి త్వరగా నిర్మించుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో మండలంలో ప్రైస్ కమిటీ ఉండాలని, మేస్త్రీలతో సమావేశం నిర్వహించాలని ఎంపీడీవోకు సూచించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు సిద్ధార్థ నాయక్, రవీందర్, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం,అధికారులు పాల్గొన్నారు.



# రెండో స్థానంలో స్మృతి

ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్ లో భారత బ్యాటర్ స్మృతి మంధాన రెండో స్థానంలో కొనసాగుతున్నారు. ఇంగ్లండ్ వికెట్ కీపర్, బ్యాటర్ అమీ జోన్స్ తాజాగా ఐసీసీ మహిళల ర్యాంకింగ్స్ లో సత్తా చాటారు. వెస్టిండీస్ తో జరిగిన మూడు మ్యాచ్ ల సిరీస్ లో మొదటి వన్డేలో ఆమె సంచలనాత్మక సెంచరీ సాధించారు. ఈ ప్రదర్శన తర్వాత, జోన్స్ మూడు స్థానాలు ఎగబాకి ఐసీసీ మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్ లో ఏడో స్థానానికి చేరుకున్నారు. అంతటితో ఆమె ఆగిపోలేదు. రెండో వన్డేలోనూ 98 బంతుల్లో 129 పరుగులు సాధించారు. ఈ అత్యుత్తమ ప్రదర్శనతో ఆమె ప్రస్తుతం 689 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నారు. 738 పాయింట్లతో లారా వోల్వార్డ్ మొదటి స్థానంలో, 727 పాయింట్లతో స్మృతి మంధాన రెండో స్థానంలో, 719 పాయింట్లతో నటాలీ స్కైవర్-బ్రంట్ మూడో స్థానంలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం అద్భుతమైన ఆటతీరు ప్రదర్శిస్తున్న జోన్స్ ర్యాంకింగ్ లో మరింత దూసుకుపోయే అవకాశం ఉంది. త్వరలో జరగనున్న భారత పర్యటనలో ఆమె.. ర్యాంకింగ్స్ లో తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంది.

## ఇలవేనిల్ కు కాంస్యం



షూటింగ్ ప్రపంచకప్ లో భారత్ బోణీ కొట్టింది. మంగళవారం మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ లో ఇలవేనిల్ వలరివాన్ కాంస్యంతో మెరిసింది. ఫైనల్లో ఆమె 231.2 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. వాంగ్ జిఫీయ్ (252.7) స్వర్ణం, వాన్ యుంజి (కొరియా, 252.6) రజతం సొంతం చేసుకున్నారు. ఆఖరి పోరులో తొలి 12 షాట్ల తర్వాత ఇలవేనిల్ 127.2 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. తర్వాత తడబడి మూడో స్థానానికి పరిమితమైంది. క్వాలిఫికేషన్లో ఈ భారత అమ్మాయి 635.9 పాయింట్లతో రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఇదే విభాగంలో రమ్య జిందాల్ (632.6), అనన్య నాయుడు (632.4).. వరుసగా 13, 15వ స్థానాల్లో నిలిచారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ లో వరుణ్ తోమర్ (160.3) ఆరో స్థానంతో సరిపెట్టుకున్నాడు. మహిళల 25 మీటర్ల పిస్టల్ క్వాలిఫికేషన్ లో హైదరాబాదీ షూటర్ ఇషా సింగ్ (294 పాయింట్లు) నాలుగో స్థానంలో నిలిచింది. స్టార్ షూటర్ మనకు బాకర్ (290), సిమ్రన్ ప్రీత్ కౌర్ (288).. 12, 19వ స్థానాలు దక్కించుకున్నారు. పురుషుల్లో నిశాంత్ రావత్ ((582) అయిదో స్థానంలో నిలిచాడు. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో బుధవారం ర్యాపిడ్ ఫైర్ రౌండ్, ఫైనల్ జరుగుతాయి.



## డబ్ల్యూటీసీ ఫైనల్.. క్రికెట్ పుట్టినిల్లు లార్డ్స్‌లో

# స్టీవ్ స్మిత్ భారీ రికార్డు

ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ లో సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా తలపడుతున్నాయి. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానం వేదికగా ఈ మ్యాచ్ జరుగుతోంది. టాస్ ఓడి ఆసీస్ బ్యాటింగ్ కు దిగింది. ఆరంభంలో వరుసగా వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన ఆస్ట్రేలియాను స్టీవ్ స్మిత్ (66; 112 బంతుల్లో 10 ఫోర్లు) ఆదుకున్నాడు. ఈ ఇన్నింగ్స్ తో స్మిత్ ఓ భారీ రికార్డు సృష్టించాడు. లార్డ్స్ మైదానంలో టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన విదేశీ బ్యాటర్ గా నిలిచాడు. ఆసీస్ కే చెందిన వారెన్ బార్డ్స్లీ (575 పరుగులు)ని స్మిత్ (591) అధిగమించాడు. క్రికెట్ పుట్టినిల్లు లార్డ్స్ లో స్మిత్ ఒక డబుల్ సెంచరీ కూడా సాధించాడు. 2015లో ఇంగ్లండ్ పై 215 పరుగులు చేశాడు.

**లార్డ్స్ మైదానంలో అత్యధిక రన్స్ చేసిన విదేశీ ఆటగాళ్లు (టెస్టుల్లో)**

స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా)- 591
వారెన్ బార్డ్స్లీ (ఆస్ట్రేలియా) - 575
గ్యారీఫీల్ సోబర్స్ (వెస్టిండీస్) - 571
డాన్ బ్రాడ్ మన్ (ఆస్ట్రేలియా) - 551
శివ్ నారాయణ్ చందర్పాల్ (వెస్టిండీస్) - 512
దిలీప్ వెంగ్ సర్కార్ (భారత్) - 508
అలెన్ బోర్డర్ (ఆస్ట్రేలియా) - 503

## ఆస్ట్రేలియా మీడియాకు అంత 'కంగారూ' ఎందుకో?!

భారత్, ఇంగ్లండ్ మధ్య అయిదు టెస్టు మ్యాచ్ ల సిరీస్ జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. అలాగే నేడు (బుధవారం) లార్డ్స్ లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య వరల్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ పోరు జరగనుంది. అయితే కొన్నిరోజుల క్రితం ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు లార్డ్స్ మైదానంలో ప్రాక్టీస్ కోసం అనుమతి లభించలేదు. దీనికి గల కచ్చితమైన కారణం ఏంటో తెలియనప్పటికీ.. ఇంగ్లండ్ టూర్ లో ఉన్న భారత జట్టు కూడా అదే మైదానంలో ముందునుంచే ప్రాక్టీస్ సెషన్ లో ఉందని తెలుస్తోంది.

నిర్వాహకుల సమాచార లోపంతో కంగారూ జట్టుకు ఇబ్బంది తలెత్తితే.. ఆస్ట్రేలియన్ మీడియా మాత్రం టీమ్ఇండియాపై తమ అక్కసు వెల్లగక్కింది. తమ టీమ్ కు లార్డ్స్ లో ప్రవేశం లభించకపోవడానికి ముమ్మాటికీ భారతజట్టే కారణమంటూ నిరాధార ఆరోపణలు చేసింది. 'ఆస్ట్రేలియా జట్టు ఖర్చుతో టీమ్ఇండియా లార్డ్స్ లో ప్రాక్టీస్ చేస్తోంది' అంటూ విద్వేషపూరిత కథనాలు ప్రచురించింది. అయితే, కంగారూ జట్టుకు మొదట అనుమతి లభించనప్పటికీ ఆదివారం నుంచే లార్డ్స్ మైదానంలో ఆసీస్ ఆటగాళ్లు ప్రాక్టీస్ చేసుకోగలిగారు.

'ఈ ఉదయం స్టేడియం ఉత్తమ వెర్షన్ ఇదే అని నేను భావిస్తున్నాను. చుట్టూ ఎవరూ లేరు. ఇది చాలా బాగుంది. ఈసారి నాగరికంగా సాగుతుందని నేను కచ్చితంగా అనుకుంటున్నాను' అని ఆసీస్ కెప్టెన్ కమ్మిన్స్ సైతం వివక్షాపూరిత వ్యాఖ్యలు చేశాడు. అలాగే అతడు ఇంగ్లండ్ టీమ్ ను టార్గెట్ చేస్తూ కూడా మాట్లాడాడు. 'గతంలో యాషెస్ సిరీస్ మధ్యలో పరిస్థితులు చాలా వేడెక్కాయి. వారిలో చాలామంది పాఠం నేర్చుకుని ఉంటారని నేను భావిస్తున్నాను. ఈసారి వారు చాలా మర్యాదగా ఉంటారని నేను కచ్చితంగా అనుకుంటున్నాను' అని కమ్మిన్స్ అన్నాడు.

# అనుష్కపై రూమర్లో నిజమే లేదా..!?

మన టాలీవుడ్ సినిమా దగ్గర చాలా మంది స్టార్ హీరోస్ తరహాలోనే హీరోయిన్స్ లో కూడా మంచి క్రేజ్ ఉన్న టాప్ హీరోయిన్ ఎవరు అంటే అది డెఫినెట్ గా అనుష్క శెట్టి అనే చెప్పొచ్చు. అయితే అనుష్క హీరోయిన్ గా నటించిన అవైటెడ్ చిత్రం ఘాటీ కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ ఎప్పుడు మొదలవుతాయా అని వారు ఎదురు చూస్తుంటే ఆమెపై ఓ కొత్త రూమర్ ఇపుడు మొదలైంది. దీని ప్రకారం అనుష్క తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించనున్న అవైటెడ్ సీక్వెల్ చిత్రం ఖైదీ 2 లో ఆమె కనిపిస్తుంది అంటూ సోషల్ మీడియాలో టాక్ స్ప్రెడ్ చేస్తున్నారు. అయితే అసలు ఇందులో ఎలాంటి నిజం లేదు అనే తెలుస్తుంది. ఇది ఒత్తి గాలి వార్త మాత్రమే అట. కాకపోతే ఇది విన్న స్వీటీ ఫ్యాన్స్ మాత్రం కొంచెం ఎగ్జైట్ అవుతున్నారు. ఇక ఘాటీ సినిమా విషయానికి వస్తే.. ఈ జూలై 11న గ్రాండ్ గా రిలీజ్ కి రాబోతుంది.



# అవికా గోర్ నిశ్చితార్థం.. ఫొటోలు పంచుకున్న నటి



'చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపు పొందిన నటి అవికా గోర్.. త్వరలోనే పెళ్లి చేసుకోనున్నారు. తనకు నిశ్చితార్థం జరిగిందన్న శుభవార్తను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. కాబోయే భర్తను పరిచయం చేశారు. తాను షేర్ చేసిన ఫొటోలో కాబోయే వాడితో సరదాగా ముచ్చటిస్తూ, ముద్దాడుతూ కనిపించారు. ''అతడు ప్రపోజ్ చేశాడు. ముందుగా నవ్వే నా సమాధానం. తర్వాత భావోద్వేగానికి గురయ్యా. చివరకు నా సమాధానం 'ఎస్'' అని అవికా పేర్కొన్నారు. మనసులో మాట అతడు బయటపెట్టగానే.. తనకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వినిపించిందని, స్లో మోషన్ లో వేడుక విజువల్స్ కనిపించాయని, గాల్లో తేలినట్టుగా అనిపించిందని అవికా సినిమాటిక్ స్టైల్ లో చెప్పారు.

## దర్శకుడు ఏఎస్ రవికుమార్ చౌదరి కన్నుమూత



టాలీవుడ్ దర్శకుడు ఏఎస్ రవికుమార్ చౌదరి కన్నుమూశారు. గుండెపోటుతో తన నివాసంలో బుధవారం తుదిశ్వాస విడిచారు. గోపీచంద్ హీరోగా 'యజ్ఞం'తో దర్శకుడిగా పరిచయమ్యారు రవి కుమార్. ఆ సినిమా విజయంతో స్టార్ హీరో నందమూరి బాలకృష్ణతో 'వీరభద్ర' చేసే అవకాశం అందుకున్నారు. ఆ సినిమా ఇబ్బందికర ఫలితం ఇవ్వడంతో తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్నారు. రీఎంట్రీలో నితిన్ తో 'ఆటాడిస్తా', తనీశ్ 'ఏం పిల్లో ఏం పిల్లడో' లాంటి సినిమాలు చేశారు. అయితే సాయి ధరమ్ తేజ్ 'పిల్లా నువ్వులేని జీవితం' తిరిగి ఏఎస్ రవి కుమార్ చౌదరిని హిట్ ట్రాక్ ఎక్కించింది. ఈ సినిమాకు ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్ గా నంది పురస్కారం గెలుచుకున్నారు. ఆ తర్వాత చేసిన గోపీచంద్ 'సౌఖ్యం', రాజ్ తరుణ్ 'తిరగబడరా సామి' మళ్లీ ఇబ్బందికర ఫలితాలే తెచ్చిపెట్టాయి. అప్పటి నుంచి ఆయన సినిమాలకు దూరంగా ఉన్నారు. రవి కుమార్ మృతికి తెలుగు దర్శకుల సంఘం సంతాపం ప్రకటించింది.

# హరిహర వీరమల్లులో నెవర్ బిఫోర్‌గా అంటున్న మేకర్స్!

ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ పట్ల ఆసక్తి నెలకొన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా విడుదల తేదీ ఎప్పుడు ఏంటి అనేవి ఫ్యాన్స్ లో సస్పెన్స్ గా మారాయి. అయితే ఈ సినిమా పవన్ కెరీర్లో మొదటి హిస్టారికల్ జానర్ అందులోని భారీ ఎత్తున విజువల్ ఎఫెక్ట్స్ కలగలిపిన ప్రాజెక్ట్ అని అందరికీ తెలిసిందే. ఈ కారణం చేత కూడా సినిమా బాగా ఆలస్యం అవుతూ వచ్చింది. అయితే ఇన్ని రోజులు నుంచి సినిమాకి పని చేస్తున్న విజువల్ ఎఫెక్ట్స్ బృందం ఫైనల్



గా సినిమా వి ఎఫ్ ఎక్స్ పనులని పూర్తి చేసేసినట్టుగా మేకర్స్ ఇపుడు సాల్యాడ్ అప్డేట్ అందించారు. అల్ జారః స్టూడియోస్ వారు దాదాపు రెండేళ్లు పాటుగా హరిహర వీరమల్లు కి కష్టపడి పని చేసి మైండ్ బ్లోయింగ్ విజువల్స్ ని అందించారు అని మేకర్స్ కాన్ఫిడెన్స్ గా చెప్తున్నారు. ఇక అంతే కాకుండా విజువల్ ఎఫెక్ట్స్ పరంగా హరిహర వీరమల్లు నెవర్ బిఫోర్ ట్రీట్ ఇస్తుంది అని మేకర్స్ ప్రామిస్ చేస్తున్నారు.

# నాకే.. సంబంధం లేదు కుండ బద్దలు కొట్టిన 'దివి'



ఫోక్ సాంగ్స్ తో ప్రజాదరణ పొందిన సింగర్ మంగ్లీ పేరు తాజాగా వార్తల్లో మార్మోగుతోంది. జూన్ 10న తన బర్త్ డేను పురస్కరించుకుని చేవెళ్లలోని త్రిపుర రిసార్ట్ లో మందు పార్టీ ఏర్పాటు చేసింది. అయితే ఇక్కడ విదేశీ మద్యంతోపాటు గంజాయి సరఫరా జరిగిందన్న పక్కా సమాచారంతో పోలీసులు రిసార్ట్ పై దాడులు జరిపారు. పార్టీకి హాజరైన పలువురిని అదుపులోకి తీసుకుని పరీక్షలు జరపగా 9 మందికి గంజాయి పాజిటివ్ గా తేలింది.

ఈ బర్త్డే పార్టీకి బిగ్బాస్ బ్యూటీ, నటి దివి వైద్య హాజరైంది. దీంతో ఆమె పేరు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా ఈ వ్యవహారంపై దివి స్పందించింది. ఫ్రెండ్ బర్త్ డే అని పిలిస్తే వెళ్లాను. కానీ, అక్కడ జరిగిన పొరపాట్లను నాపైన తోయడం సరికాదు. నేను నిజంగా తప్పు చేసుంటే, ఆ మేరకు మీ దగ్గర సాక్ష్యాలు ఉంటే నా ఫోటో వేయండి. కానీ ఏ సాక్ష్యం లేకుండా నా ఫోటో వాడి నన్ను నెగెటివ్ చేస్తుంటే కెరీర్ కు ఎంత ఇబ్బంది అవుతుంది?

ఎంతో కష్టపడి ఇంతదూరం వచ్చాను. ఫ్రెండ్ బర్త్ డే అంటే ఎవరైనా వెళ్తారు. అలాగే, నేను కూడా ఆ అమ్మాయి నా స్నేహితురాలని వెళ్లాను. అక్కడ జరిగిన పరిస్థితులకు నేను కారణం అన్నట్లుగా ఫోటో వేస్తున్నారు. మీ ఫ్రెండ్ పుట్టినరోజు వేడుకల్లో ఏదైనా పొరపాటు జరిగితే మీరు బాధ్యత వహిస్తారా? కాదు కదా.. దయచేసి నా ఫోటోలు వాడకండి. నాకు ఇబ్బంది అవుతుంది అని ఓ ఆడియో రిలీజ్ చేసింది. అటు ఇన్స్టాగ్రామ్ స్టోరీలోనూ హీరో, విలన్ కొట్టుకుని మధ్యలో కమెడియను చంపేసినట్లు ఏంటండి ఇది? అని ఆవేదన వ్యక్తం చేసింది. మంగ్లీ బర్త్ డే పార్టీకి వెళ్లానే తప్ప అక్కడ జరిగిన పరిణామాలకు, తనకు ఎటువంటి సంబంధం లేదని దివి స్పష్టం చేసింది.



# ఎన్టీఆర్‌తోనే ఆ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్.. నాగవంశీ నుంచి క్లారిటీ

లేటెస్ట్ గా కొన్ని ఊహించని రూమర్స్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అలాగే దర్శకుడు త్రివిక్రమ్ కలయికలో భారీ ప్రాజెక్ట్ ఆగిపోయింది అని దానిని మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కాంబినేషన్ లో చేయనున్నారు అని రూమర్స్ గట్టిగా వినిపించాయి. అయితే ఇది ఎంత వరకు నిజం అనేది క్లారిటీ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి దీనిపై ఎట్టకేలకు ఒక బిగ్ క్లారిటీ వచ్చేసింది.

డైనమిక్ నిర్మాత సూర్య దేవర నాగవంశీ నుంచి ఇప్పుడు ఒక ఊహించని హింట్ తో క్లారిటీ వచ్చేసింది. తన నుంచి ఎక్స్ ఖాతా నుంచి తన మోస్ట్ ఫేవరెట్ అన్న మోస్ట్ పవర్ ఫుల్ గాడ్ గా కనిపించనున్నారు అని క్లారిటీ ఇచ్చేసారు. దీనితో పాటుగా కుమార స్వామి పై తెలుగులో ఒక శ్లోకం లాంటిది పెట్టడంతో మొత్తానికి ఒక సెన్సేషనల్ క్లారిటీ వచ్చేసింది అని చెప్పొచ్చు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No:3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.